నిజం న్యూస్ ఛానల్లో వార్తా చేయడానికి రిపోర్టర్లు కావలెను. 9848581888
News Voice of Truth

# నిజం చెప్తుతాం
Nijam Cheputham తెలుగు దినపత్రిక

సూర్యాపేట | ఆదివారం | 23-03-2025 | ఎడిటర్: కాముళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక: 30 | పేజీలు: 4 | వెల: రూ.1/-

## మార్కాపురంలో పాము పిల్లల కలకలం

ఆంధ్రప్రదేశ్‌లోని మార్కాపురంలో 80 పాము పిల్లలు బయటపడటం స్థానికంగా కలకలం రేపింది. మార్కాపురం పట్టణ శివారులో సుమారు 15 రోజుల క్రితం రెండు పాములు గుడ్లు పెట్టాయి. ఈ విషయాన్ని స్థానికులు స్నేక్ క్యాచర్ నిరంజన్‌కు తెలియజేశారు.వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న స్నేక్ క్యాచర్ నిరంజన్ 120 పాము గుడ్లను సేకరించి అటవీశాఖ కార్యాలయంలో భద్రపరిచారు



## వైసీపీలో మాదిగలకు ప్రాధాన్యత లేదు

- ఎస్సీ వర్గీకరణపై జగన్ స్పష్టత ఇవ్వాలని డిమాండ్
- ఆదిమూలపు సురేష్ తో స్క్రిప్ట్ చదివించారని ఆరోపణ
- చంద్రబాబు వర్గీకరణకు అనుకూలంగా ఉన్నారని ప్రశంస
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

హైదరాబాద్,మార్చి22,(నిజం చెపుతాం) షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) వర్గీకరణ అంశంపై తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డిల మధ్య స్పష్టమైన వైరుధ్యం ఉందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. ఈ అంశంపై వైఎస్సార్సీపీ వైఖరిని జగన్ స్వయంగా వెల్లడించాలని, ఇది సామాజిక న్యాయమా లేక దళితుల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నమా అనేది తేల్చి చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.నిన్న అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణపై తీర్మానం జరిగిన అనంతరం వైఎస్సార్సీపీ వైఖరిపై స్పష్టత కొరవడిందని మందకృష్ణ విమర్శించారు. ఈ అంశంపై పార్టీ అధినేత జగన్ స్వయంగా మాట్లాడకుండా మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ కుమార్ ద్వారా అభిప్రాయం చెప్పించారని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఇది మాదిగ సామాజిక వర్గాన్ని కించపరిచేలా ఉందని, పార్టీలో మాలల ఆధిపత్యానికి ప్రాధాన్యత ఇస్తున్నారనే భావన కలుగుతోందని ఆయన ఆరోపించారు.

## సింగిల్‌గానే పోటీ చేసి
# అధికారంలోకి వస్తాం

### బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్



- తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారు
- రాష్ట్రంలో ఒంటరిగానే మళ్లీ అధికారంలోకి వస్తామని ధీమా
- పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేవన్న కేసీఆర్
- ఇప్పుడు అదే తెలంగాణ సమస్యల వలయంలో చిక్కుకుందని వ్యాఖ్య

హైదరాబాద్,మార్చి22,(నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారని మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గోదావరిఖని నుంచి పాదయాత్రతో కేసీఆర్ ఫాంహౌస్‌కు చేరుకున్నారు. ఫాంహౌస్‌లో పాదయాత్ర చేసిన బృందంతో బీఆర్ఎస్ పార్టీ అధినేత సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో ఒంటరిగానే మళ్లీ అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. బెల్లం ఉన్న దగ్గరకే ఈగలు వస్తాయని, తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారని ఆరోపించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు లేవని ఆయన అన్నారు. కానీ ఇప్పుడు అదే తెలంగాణ సమస్యల వలయంలో చిక్కుకుందని వ్యాఖ్యానించారు.



## పునర్విభజనపై అన్ని రాష్ట్రాలు
# ఏకం కావాలి

### చెన్నైలో డీఎంకే సమావేశానికి హాజరైన కేటీఆర్

**దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం వివక్షను చూపిస్తోందన్న కేటీఆర్**

**జనాభా ఆధారంగా సీట్లు పెంచడం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమన్న కేటీఆర్**

మార్చి22,(నిజం చెపుతాం) లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు నష్టం వాటిల్లుతుందని, డీలిమిటేషన్‌ను ప్రశ్నించని పక్షంలో చరిత్ర తమను క్షమించదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు జరగనున్న అన్యాయంపై చర్చించేందుకు డీఎంకే ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశానికి కేటీఆర్ హాజరయ్యారు.ఈ సమావేశం అనంతరం ఆయన మాట్లాడుతూ, లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనపై అన్ని రాష్ట్రాలు ఏకం కావాలని పిలుపునిచ్చారు. దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం వివక్ష చూపుతోందని ఆరోపించారు. డీలిమిటేషన్ కారణంగా తెలంగాణలో నియోజకవర్గాల సంఖ్య తగ్గిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

## ఎన్డీయే కూటమి సర్కారు దక్షిణాది
# రాష్ట్రాలపై చిన్నచూపు



- కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డ తెలంగాణ ముఖ్యమంత్రి
- ఉత్తరాది రాష్ట్రాలకు భారీగా నిధులు తిరిగిస్తోందని ఆరోపణ
- దక్షిణాది రాష్ట్రాలను చిన్నచూపు చూస్తోందని ఫైర్
- తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి పెద్ద మొత్తంలో పన్నులు చెల్లిస్తోందని, తిరిగి పొందుతున్నది మాత్రం స్వల్పమే
- బీహార్ కు మాత్రం రూపాయికి ఏకంగా 6 రూపాయలు తిరిగిస్తోంది

\- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**కేంద్రంలోని ఎన్డీయే కూటమి సర్కారు దక్షిణాది రాష్ట్రాలను చిన్నచూపు చూస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి పెద్ద మొత్తంలో పన్నులు చెల్లిస్తోందని, తిరిగి పొందుతున్నది మాత్రం స్వల్పమేనని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం రూపాయి ఇస్తే, కేంద్రం కేవలం 42 పైసలు మాత్రమే తిరిగిస్తోందని విమర్శించారు. అదే బీహార్ కు మాత్రం రూపాయికి ఏకంగా 6 రూపాయలు తిరిగిస్తోందని చెప్పారు. ఈమేరకు శనివారం చెన్నైలో స్టాలిన్ సర్కారు ఏర్పాటు చేసిన అఖిలపక్ష భేటీలో రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. పన్నుల చెల్లింపు విషయంలో తెలంగాణతో పాటు తమిళనాడు (రూపాయికి 26 పైసలు), కర్ణాటకకు (రూపాయికి 16 పైసలు) మాత్రమే అందుతున్నాయని తెలిపారు. ఈ విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతోందని రేవంత్ రెడ్డి చెప్పారు. ఉత్తరాది రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్ కు (రూపాయికి రూ. 2.03), మధ్యప్రదేశ్ కు (రూపాయికి రూ.1.73) అందుతున్నాయని తెలిపారు.**

'తెలంగాణలో వేగవంతమైన ఆర్థిక అభివృద్ధిని సాధించాం. జీఎస్‌డీపీ, తలసరి ఆదాయంలోనూ వృద్ధి సాధించాం. తెలంగాణలో సుపరిపాలనతోపాటు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. అభివృద్ధిలో రాణిస్తున్న తెలంగాణ వంటి రాష్ట్రాలకు రాజకీయ పరిమితులు చేటు చేస్తాయి' అని రేవంత్ రెడ్డి చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన డీలిమిటేషన్ కు తెలంగాణ వ్యతిరేకమని స్పష్టం చేశారు. ఈ విధానంలో పారదర్శకత లోపించిందని, దీనివల్ల రాష్ట్రాల మధ్య రాజకీయ అసమానత్వం ఏర్పడుతుందని రేవంత్ రెడ్డి చెప్పారు. దీనిని కట్టడి చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. డీలిమిటేషన్ పేరుతో లోక్ సభ సీట్లు పెంచవద్దని, సీట్ల పెంపుతో సంబంధంలేకుండా అంతర్గత డీలిమిటేషన్ చేపట్టాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. 1976 లో కూడా లోక్ సభ సీట్లు పెంచకుండానే డీలిమిటేషన్ జరిపారని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. ఇప్పుడు కూడా ఇదే పద్ధతిని అనుసరించాలని ప్రధాని నరేంద్ర మోదీకి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.డీలిమిటేషన్‌లో అన్యాయం జరగకుండా దక్షిణాది రాష్ట్రాలు ఉమ్మడిగా పోరాటం చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఫెయిర్ డిలిమిటేషన్ జేఏసీ సమావేశంలో సీఎం రేవంత్ మాట్లాడుతూ.. దక్షిణాది రాష్ట్రాలు ఉద్యోగ ఉపాధి కల్పనల్లో పాటు జీడీపీ పెరుగుదల సంక్షేమ పథకాల అమలు వంటి అన్నిటిలోనూ ముందంజలో ఉందన్నారు. బీహార్ ఒక రూపాయి కేంద్రానికి పన్ను కడితే ఆరు రూపాయలు పొందుతోందని.. ఉత్తరప్రదేశ్ రెండు 30 పైసలు పొందుతోందని తెలిపారు. అయితే కర్ణాటక 26 పైసలు, తమిళనాడు 16 పైసలు, తెలంగాణ 42 పైసలు పొందుతోందని చెప్పుకొచ్చారు. జనాభా ప్రాతపదికన డీలిమిటేషన్‌ను దక్షిణాది రాష్ట్రాలు అంగీకరించవని వెల్లడించారు.యూపీ, ఎంపీ, బీహార్ తదితర రాష్ట్రాల డామినేషన్ అంగీకరించేది లేదన్నారు. 2026లో మోడీ డీలిమిటేషన్ అమలు చేయదలిస్తే ఇందిరాగాంధీ, వాజ్‌పేయి మార్గాలు అనుసరించాలని చెప్పుకొచ్చారు. డీలిమిటేషన్ రాష్ట్రాల అంతర్గతంగా చేస్తూ మహిళా రిజర్వేషన్, ఇతర రిజర్వేషన్లు అమలుకు పూనుకోవాలని అన్నారు. ప్రస్తుత 534 సీట్లలో దక్షిణాదికి 130 సీట్లు ఉందని... అంటే 24 శాతం ఉందన్నారు. దీన్ని 33 శాతానికి పెంచాలని... ఆ విధంగా దక్షిణాది రాష్ట్రాల సీట్లు మరింత పెంచాలని సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు.పునర్విభజనపై తమిళనాడు సీఎం స్టాలిన్ కీలక వ్యాఖ్యలు చేశారు. పునర్విభజన న్యాయసమ్మతంగా జరిగే వరకు తాము దానిని అంగీకరించలేమని స్పష్టం చేశారు. పార్లమెంట్ స్థానాలను తగ్గించడం తీవ్రమైన ముప్పుగా మారుతుందన్నారు.

# చంద్రబాబే నాకు స్ఫూర్తి

- చంద్రబాబు అనుభవం రాష్ట్రానికి అవసరమన్న పవన్
- ఆయన 15 ఏళ్లు సీఎంగా ఉండాలన్న డిప్యూటీ సీఎం
- రాయలసీమ రతనాలసీమ కావాలని ఆకాంక్ష



అమరావతి,మార్చి22,(నిజం చెపుతాం) ఏపీ కష్టాల్లో ఉన్న సమయంలో కూటమిని రాష్ట్ర ప్రజలు గెలిపించారని... మొత్తం 175 సీట్లలో 164 సీట్లను కట్టబెట్టి ఘన విజయం అందించారని చెప్పారు. కూటమికి 21 ఎంపీ స్థానాలను కట్టబెట్టారని తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళుతున్నామని చెప్పారు. రాష్ట్రం బాగుండాలని చంద్రబాబు కోరుకుంటారని... చంద్రబాబే తనకు స్ఫూర్తి అని... ఆయన స్ఫూర్తితోనే తాను పని చేస్తున్నానని తెలిపారు. చంద్రబాబు అనుభవం రాష్ట్రానికి అవసరమని... ఆయన 15 ఏళ్లు సీఎంగా ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం పూడిచెర్ల గ్రామంలో రైతు రాజన్న పొలంలో ఫామ్ పాండ్ నిర్మాణ పనులకు పవన్ భూమిపూజ చేశారు. అనంతరం పూడిచెర్లలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో ప్రసంగిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

## సహాయక చర్యల్లో
# జాప్యం ఎందుకు...

- సొరంగంలో చిక్కుకుపోయిన వారిని తలుచుకుంటే గుండె తరుక్కుపోతుందన్న హరీశ్ రావు
- నెల రోజులు గడుస్తున్నా... ఏడుగురు ఏమయ్యారో తెలియని పరిస్థితి అని ఆవేదన
- బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు



హైదరాబాద్,మార్చి22,(నిజం చెపుతాం) పొట్టకూటి కోసం వచ్చి ఎస్ఎల్‌బీసీ సొరంగంలో చిక్కుకుపోయిన వారిని తలుచుకుంటే గుండె తరుక్కుపోతుందని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. సహాయక చర్యల్లో ఎందుకింత జాప్యం జరుగుతోందని ఆయన ప్రశ్నించారు.నెల రోజులు గడుస్తున్నా... సొరంగంలో చిక్కుకుపోయిన వారు ఏమయ్యారో తెలియని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక కార్మికుడి మృతదేహం వెలికితీయడం తప్ప మిగిలిన ఏడుగురి జాడ గుర్తించలేకపోయారని విమర్శించారు.సహాయక చర్యలు ఆలస్యం కావడంలో ప్రభుత్వ వైఫల్యం కూడా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్ఎల్‌బీసీ ప్రమాదానికి, బాధిత కుటుంబాలు అనుభవిస్తున్న తీవ్ర ఆవేదనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు.

## విద్యా రంగానికి తెలంగాణ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తుంది

### - డిండి మండల బిఆర్ఎస్ వి అధ్యక్షులు గుర్రం సురేష్

డిండి మార్చి22 (నిజం చెపుతాం),తెలంగాణప్రభుత్వం విద్యా రంగానికి అన్యాయం చేస్తుందని డిండి మండల బి ఆర్ ఎస్ వి అధ్యక్షులు గుర్రం సురేష్ అన్నారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఈ రోజు శనివారం విద్యార్థి నాయకులను అక్రమ అరెస్టులను చేయడం అన్యాయమని చెప్పారు. ప్రభుత్వం నిర్భందన పాలన చేస్తూ ప్రశ్నించే నాయకులను అరెస్టు చేయడం చాలా దారుణమన్నారు. యువతకు జాబ్ క్యాలెండర్ ,నిరుద్యోగ భృతి ఇవ్వాలని ఈసందర్భంగా డిండి మండల బి ఆర్ ఎస్ వి అధ్యక్షులు గుర్రం సురేష్ అన్నారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.




## సింగిల్‌గానే పోటీ చేసి అధికారంలోకి వస్తాం



పదేండ్ల బిఆర్ఎస్ ప్రగతి పాలనలో జలాలతో అలుగెల్లిన గోదావరి కాళేశ్వరం ప్రాజెక్టులు, కాంగ్రెస్ పాలన తెచ్చిన కరువుతో చెరువులు కుంటలు అడుగంటి ఎడారిగా మారాయి'అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆవేదన వ్యక్తంచేశారు. "తలాపున పారుతుంది గోదారి నీ చేను నీ చెలుక ఎడారి'అని నాటి ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ నీటి కష్టాలను వివరిస్తూ...నాటి కవి సదాశివుడు రాసిన పాటను తిరిగి గుర్తుకుచేసుకునే పరిస్థితులు తలెత్తడం శోచనీయం'అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పుకొచ్చారు. ఎండిన గోదావరి తల్లి కన్నీటి గోసను... కాళేశ్వరం నీళ్ళందక పంటలు ఎండిన రైతన్నల గుండె కోతను.. సభ్య సమాజానికి తెలిపేందుకు.. రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అధ్వర్యంలో రామగుండం నుంచి ఎర్రవల్లి దాకా 200 మందితో కూడిన 180 కిలోమీటర్ల పాదయాత్ర వారం రోజుల పాటు సాగి శనివారం ముగిసింది. ఈ ముగింపు సభ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన ఎర్రవల్లిలో జరిగింది. గతేడాది ఇదే రోజు నిండు కుండల్లాంటి కాళేశ్వరం ప్రాజెక్టులు నేడు ఎందుకు ఎండిపోయినాయో.... ఇందుకు కారణం ఎవరు అనే విషయాన్ని సభ్యాసమాజానికి తెలియజేసేందుకు కోరుకంటి చందర్ అధ్వర్యంలో పాదయాత్ర చేయడం అభినందనీయం... అని పాదయాత్రలో పాల్గొన్నప్రతీ ఒక్కరినీ కేసీఆర్ అభినందించారు.తెలంగాణకు సాగునీరు తాగునీరు అవసరం..'తెలంగాణ ను కొట్లాడి సాధించుకున్నాం. ఎంతో జాగ్రత్తగా నిలబెట్టుకున్నం. ప్రజలు ఏమనుకున్నారో ఏందో కొత్త ప్రభుత్వాన్ని తెచ్చుకున్నరు. అదీ వాళ్లిష్టం. కానీ దాని ఫలితం లోకం చూస్తున్నది. ఇన్నాళ్ళు లేని నీటి గోస ఇప్పుడెందుకు వచ్చినట్టు..? తెలంగాణ కు నీళ్లు ఇవ్వాలనే పాలనా ప్రాధాన్యతను రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం వల్లే తెలంగాణకు సాగునీరు తాగునీరు సమస్య వచ్చింది'అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రశ్నించారు.'తెలంగాణ పాలకులు మొదటి నుంచీ నీటి సమస్యను ఆర్థిక సమస్యగా చూడడం ఒక అవలక్షణంగా మార్చుకున్నారు. గల్ఫ్ లాంటి ఎడారి దేశాల్లో నీళ్లుండవు. అక్కడి ప్రభుత్వాలు సముద్ర జలాలనుంచి ఉప్పును వేరుచేసి నీటిని శుద్ధి చేసి మంచినీరుగా వాడుకుంటారు. మద్రాస్‌లో కూడా నీటి కొరతను అధిగమించేందుకు అటువంటి కార్యాచరణను చేపట్టారు. భౌగోళిక వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ప్రజల శ్రేయస్సును పరిగణలోకి తీసుకొని ప్రభుత్వాలు పనిచేయవలసి ఉంటుంది. అంతేతప్ప వాటిని ఖర్చుకు లింకు పెట్టి ఆలోచన చేయడం తప్పు. తెలంగాణకు సాగునీరు తాగునీరు అవసరం. అందుకోసం రాష్ట్ర ప్రభుత్వాలు ఖర్చుకు వెనకాడకుండా ప్రజలకు తాగునీరు వ్యవసాయానికి సాగు నీరు అందించాల్సిందే'అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్పష్టం చేశారు.రైతుసంక్షేమం ఎక్కడ?'తెలంగాణ రాగానే నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం, వ్యవసాయ స్థిరీకరణ కోసం దృష్టి సారించి పటిష్టమైన కార్యాచరణను అమలు చేసింది. రైతాంగ వ్యవసాయ అభివృద్ధి పాలనా ప్రాధాన్యతాంశంగా నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంచుకుంది. అందులో భాగంగా ప్రాజెక్టుల ద్వారా సాగునీరు అందివ్వడం. వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్తు ఉచితంగా అందించడం. పంట పెట్టుబడి సాయం చేయడం. పండిన ధాన్యాన్ని గిట్టుబాటు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేయడం అనే అంశాలను ప్రాధాన్యతగా తీసుకొని ఎన్ని కష్టాలొచ్చినా నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసింది'అని కేసీఆర్ గుర్తు చేశారు. దాని ఫలితంగా పదేళ్లపాటు రాష్ట్ర రైతాంగం ప్రజలు ఎటువంటి బాధలు లేకుండా జీవించారు. కానీ ఇప్పుడున్న ప్రభుత్వం వీటిని అందించడానికి ఖర్చు అవుతుందని వెనకాడుతున్నది. ఇది సరికాదు. ఎప్పుడైనా ప్రభుత్వాలే రైతుల దగ్గర భూమి శిస్తులు వసూలు చేసిన సందర్భాలున్నాయి కానీ ఉల్టా ప్రభుత్వమే రైతుకు భరోసా కల్పించే విధంగా పంట పెట్టుబడి అందించిన పరిస్థితి ఈ దేశంలో ఉన్నదా..? రైతు సంక్షేమం దిశగా కేవలం బిఆర్ఎస్ ప్రభుత్వం ఆలోచన ఫలితమే. ఈ పరిస్థితులను తెలంగాణ సమాజం ఇప్పటికైనా అర్థం చేసుకోవాలి'అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హితవు పలికారు.కత్తి ఒకనికి ఇచ్చి యుద్ధం ఒకరిని చేయమంటే ఎట్లా అయితది ?'మనం ఇచ్చిన కరెంటు ఎటు పోయింది ? మనం ఇచ్చిన మిషన్ భగీరథ తాగునీరు ఎందుకు ఇవ్వలేకపోతున్నారు ? ఎండాకాలం లో కూడా మత్తడి దునికిన చెరువులు ఇప్పుడు ఎందుకు నీరు లేక ఎండిపోతున్నాయో.. ప్రజలు అర్థం చేసుకోవాలి'అని కేసీఆర్ చెప్పుకొచ్చారు. 'పల్లెల నుంచి హైదరాబాదు వంటి పట్టణాలకు బతకడానికి వచ్చిన పేదలకు నాటి మన ప్రభుత్వం అండగా నిలిచింది. కానీ ఇప్పుడున్న ప్రభుత్వము వాళ్ల ఇండ్లను కూల్చివేస్తున్నది. గోరేటి వెంకన్న లాంటి కవులు రాసిన, గల్లి చిన్నది గరీబోళ్ల కథ పెద్దది వంటి పాటల స్ఫూర్తితో, పేదలకు ఇండ్ల నిర్మాణం చేపట్టినం. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇండ్లను హైడ్రా.పేరుతో కూల్చేస్తుంటే ....కేసీఆర్ అన్నా ఎక్కడున్నావు రావే... రావే...అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. కానీ నన్ను వోడగొట్టి ఇంట్ల కూర్చోబెట్టిండ్రు కదా.. నేను ఎక్కడికి రావాలె? కత్తి ఒకనికి ఇచ్చి యుద్ధం ఒకరిని చేయమంటే ఎట్లా అయితది ?'అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎద్దేవా చేశారు.

## శాలివాహనుని 1947వ జన్మదిన వేడుక



నకిరేకల్ మార్చి 22 ( నిజం చెపుతాం ) నియోజకవర్గ కేంద్రంలోని శాలివాహన ఉత్సవ కమిటీ అధ్యక్షుడు దొమ్మటిసైదులు ఆధ్వర్యంలో శాలివాహన 1947వ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలవేసి ఘనమైన నివాళులర్పించినదైద రవీందర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గార్లపాటి రవీందర్ రెడ్డి శాలివాహన సంగం గౌరఅధ్యక్షులు చేతరాజు వెంకటేశ్వర్లు శేషరాజు పెల్లి వీరస్వామి శాలివాహన సంఘం నాయకుడు మారపాక నరసయ్య నకిరేకల్ మాజీ మార్కెట్ చైర్మన్ నడికుడి ఉమా వెంకటేశ్వర్లు రాష్ట్ర బీసీ సంక్షేమ సంగం నాయకులు ఆరూరి వెంకటేశ్వర్లు16వ కౌన్సిలర్ ఘర్షకోటి సైదులు ఉపాధ్యక్షులు సాకుంట్ల నరసింహ జనరల్ సెక్రెటరీ సుగ్రీవులు ట్రెజరర్ ఏడుకొండలు సహాయక కార్యదర్శి గౌరయ్య యోగానందం, మల్లికార్జున్, నడికుడి ప్రశాంత్, యోగి దాస్, %చీ%హేమంత్, తిరుగుడు రవి యాదవ్ మరియు తదితర శాలివాహన సంఘం నాయకులు పాల్గొన్నారు

## రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాలలో రోడ్డు వెడల్పు చేయాలని మంత్రి సీతక్కను కలిసిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

మునుగోడు మార్చి 22 (నిజం న్యూస్): రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ రహదారుల వెడల్పు అంశంపై అసెంబ్లీలో మంత్రి సీతక్క చాంబర్లో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాగ్రామాలలో పెరుగుతున్న వాహనాల రద్దీ నేపథ్యంలో గ్రామీణ రహదారులను 3.5 మీటర్ల నుండి 5.5 మీటర్ల వరకు పెంచాలని ఇప్పటికే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గ్రామీణ ప్రాంతాలలో ఎడ్ల బండ్లు తిరిగే రహదారులలో వాహనాల సంఖ్య పెరిగిందని, ప్రతి గ్రామంలోకి కార్లు హెవీ వెహికల్స్ వెళ్తుండడంతో ఇప్పుడున్న రోడ్లు సరిపోవడం లేదని చెప్పిన రాజగోపాల్ రెడ్డి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి సంబంధిత శాఖ అధికారులతో



చర్చించి రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల వెడల్పు నిర్ణయాన్ని చేపడతామని హామీ ఇచ్చారు దాంట్లో భాగంగానే పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క తో అసెంబ్లీలోని మంత్రి చాంబర్లో సమావేశం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సూచనతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామీణ రోడ్లను 3.5 మీటర్ల నుండి 5.5 మీటర్ల వరకు వెడల్పు చేస్తున్నామని దానికి సంబంధించిన ప్రపోజల్స్ కూడా రెడీ అయ్యాయని, త్వరలోనే టెండర్లు పిలుస్తామని తెలిపిన మంత్రి సీతక్క చెప్పారు. రోడ్ల వెడల్పు కు సంబంధించి ఇంకా ఏమైనా సలహాలు సూచనలు ఉంటే ఇవ్వండని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ని కోరిన మంత్రి సీతక్క సంబంధిత శాఖ అధికారులకు పలు సూచనలు చేసిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి వివరించారు...

## డీలిమిటేషన్ పేరుతో బిజేపి మరొకసారి మోసం

### - గాజుల సుకన్య శ్రీనివాస్



నకిరేకల్, మార్చి 22,( నిజం చెపుతాం ):బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇస్తానని పార్లమెంటులో బిల్లు పాస్ చేసి అమలు చేయకుండా పక్కనపెట్టి డీలిమిటేషన్ పేరుతో మరొకసారి మోసం చేయాలని చూస్తున్న నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న మహిళా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ...ఈరోజు హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతా రావు నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా మహిళా కాంగ్రెస్ నాయకులు మహిళలు కదిలి వచ్చి బిజెపి ఆఫీసు ముట్టడి చేశారు.అనంతరం నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ తగలబెట్టిన కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు నకిరేకల్ మున్సిపల్ కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ మరియు మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు.

## భగత్ సింగ్ 94వ వర్ధంతి వారోత్సవాలను జయప్రదం చేయండి

### -పీ వై ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్

ఉమ్మడి నల్లగొండ బ్యూరో,మార్చి22 (నిజంచెపుతాం) భారతదేశ స్వేచ్ఛ, స్వాతంత్రం కోసం బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి ఉరికొయ్యలను ముద్దాడిన విప్లవ వీరుడు భగత్ సింగ్ 94వ వర్ధంతి వారోత్సవాలను మార్చి 23 నుండి 30 వరకు జరపాలని,యాదాద్రి భువనగిరి జిల్లా జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ పాల్గొని మాట్లాడుతూ.మన దేశ భవిష్యత్తును కాపాడుకోవడం కోసం దేశంలో ఉన్న విద్యార్థులు,యువకులు విప్లవ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.భగత్ సింగ్,రాజ్ గురు, సుఖదేవ్ ల పోరాట స్ఫూర్తితో దేశవ్యాప్తంగా మరో స్వతంత్ర పోరాటానికి యువతీ, యువకులు, ప్రజలు సిద్ధం కావాలన్నారు. దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నక్సలిజం పేరుతో అమాయకులైన ఆదివాసీలను, గిరిజనులను వందలాది మందిని తమ రక్షణ బలగాల అక్రమ ఎన్కౌంటర్లు చేస్తున్నారని. మోడీ, అమిత్ షా ద్వయం సాగిస్తున్న మారణకాండ కు వ్యతిరేకంగా దేశ ప్రజలందరూ భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో ఈ దోపిడీ వ్యవస్థను కూల్చివేయడానికి సిద్ధపడాలని ఉ ఒడాలన్నారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా అధ్యక్షులు సిద్దేశ్వర్, ఎలగందుల సిద్ధులు,ఆర్. ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



## వికలాంగుల ఆర్థిక పునరావాస పథక ఇంటర్వ్యూ



తుర్కపల్లి, మార్చ్ 22(నిజం చెపుతాం ) :తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో వికలాంగుల ఆర్థిక పునరావాస పథకంపై ఇంటర్వ్యూలను నిర్వహించినట్లు ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలానికి వికలాంగుల పునరావాస పథకం కింద 50వేల రూపాయల ఒక్క యూనిట్ కు 31 మంది వికలాంగులు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. శనివారం 20 మంది ఇంటర్వ్యూకు హాజరైనట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ స్వరాజ్యం, ఏపిఎం యాదగిరి, ఐసిడిఎస్ సూపర్వైజర్ నజీమునిస, సూపర్వైజర్లు రమణకుమారి, అండాలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నాను జయప్రదం చేయండి

### - సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్.

తుర్కపల్లి, మార్చ్ 22(నిజం చెపుతాం) :సీపీఎం పార్టీ మండల కమిటీ సమావేశం సీనియర్ నాయకులు కొక్కొండ లింగయ్య అధ్యక్షతన జరుగగా...ఈ సమావేశంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ మండలంలో స్పెషల్ అధికారుల పాలనలో గ్రామాల లో అభివృద్ధి పనులు కుంటూ పడ్డాయని, ఆవేదన వ్యక్తం చేశారు.గత ఎన్నికల హామీల్లో భాగంగా ఆరు గ్యారంటీలలో దాదాపు 418 రకాల హామీలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేస్తామని చెప్పి ఎన్నికల్లో గెలిచి 15 నెలల కాలం అయ్యింది, వారి హామీలలో భాగంగా ఉచిత బస్సు సౌకర్యం పూర్తిగా అమలు చేస్తూ, మిగతా గ్యారంటీల్లో పూర్తిగా అమలు చేయలేని పరిస్థితి ఉన్నది, గ్రామాలలో పెన్షన్స్ మంజూరు గాక దాదాపు రెండు సంవత్సరాల కాలమైంది,అర్హత కలిగిన పేద ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారని, అలాగే పెన్షన్స్ ను డబుల్ చేస్తామన్న హామీని ఇచ్చి ఇంతవరకు చేయలేదు,వెంటనే అర్హత కలిగిన పేద ప్రజలకు నూతన పెన్షన్లు మజురు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండలంలో ఇండ్లు లేనిపేద ప్రజలు గత 10 సంవత్సరాలు గా ఆశగా ఎదురు చూసిన ప్రజలకు కాంగ్రెస్ అధికారంలో కి వచ్చి 15 నెలలు అయినా ఇండ్లు,ఇండ్ల స్థలాలు ఇవ్వలేదు అని,ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేని పేదలందరికీ ఇండ్లు,ఇండ్ల స్థలాలు ఇవ్వాలని,రేషన్ కార్డులు లేని పేద ప్రజలు నూతనంగా రేషన్ కార్డులు మంజూరు కాక గత 10 సంవత్సరాలుగా ఎదురు చూస్తూ,అర్ధాకలితో అలమటిస్తున్నారని ప్రభుత్వం వెంటనే పేద ప్రజలకు నూతన రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కొరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 28న తలపెట్టిన ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నాను జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కొక్కొండ లింగయ్య,గడ్డమీది నరసింహ,తలారి మాతయ్య,తూటి వెంకటేశం, ఆవుల కలమ్మ,గుండెబోయిన వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది

### - బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి

సంస్థాన్ నారాయణపురం,మార్చి22, (నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని జై హింద్ ఫంక్షన్ హాల్లో భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన భారతీయ జనతా పార్టీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు,మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి గంగిడి మనోహర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ దివంగత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్పేయి శతజయంతోత్సవాలలో భాగంగా అటల్ బీహార్ వాజ్పేయి దేశానికి చేసిన సేవలను గుర్తు చేశారు. అదేవిధంగా వన్ నేషన్ వన్ ఎలక్షన్ గురించి నరేంద్ర మోడీ చేస్తున్న కృషిని వన్ నేషన్ వన్ ఎలక్షన్ విధానం వలన దేశ ప్రజలకు దేశ అభ్యున్నతికి కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించి చెప్పాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.అదేవిధంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థుల గెలిపే లక్ష్యంగా పనిచేయాలని దానికోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చేదాక ఎప్పటికప్పుడు ప్రజల తరఫున పోరాటాలు చేయాలని దానికోసం ప్రతి గ్రామంలో ప్రజల తరపున దరఖాస్తులను స్వీకరించి,ప్రభుత్వ అధికారులకు అందజేయాలని అవి నెరవేరనియెడల ప్రజల తరపున ఉద్యమాలను ఉధృతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్త తీసుకోవాలని దిశా నిర్దేశం చేయడం జరిగింది.తదనంతరం సంస్థాన్ నారాయణపురం మండలంలో భూగర్భ జలాలు అడుగంటిపోయి బోర్లన్ని ఎండిపోయి వరి పొలాలన్నీ పూర్తిగా ఎండిపోయాయని దానివలన మండలంలోని రైతులందరూ నష్టపోయారు కాబట్టి ఎండిపోయిన ప్రతి వరి పొలానికి ఎకరానికి 30 వేల చొప్పున ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించి సంస్థాన్ నారాయణపురం మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించడంతోపాటు మండలానికి శివన్న గూడెం ప్రాజెక్టు ద్వారా గాని,ఇబ్రహీంపట్నం చెరువును రిజర్వాయర్ గా చేసి మండలానికి నీరు అందించాలని అదికూడా సాధ్యం కానియెడల మూసి జలాలను శుద్ధిచేసి సాగునీరు అందించాలని డిమాండ్ చేస్తూ ఈరోజు భారతీయ జనతా పార్టీ తరఫున సంస్థాన్ నారాయణపురం మండల తహసీల్దార్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్,మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడు,భాస్కర నరసింహ గౌడ్,జక్కర్తి బిక్షం,నందగిరి జగత్ కుమార్,బండమీది కిరణ్,సంపతి సుధాకర్ రెడ్డి,కట్కూరి వెంకటేశం గౌడ్,కోడూరి బీరప్ప,అంబోతు హతీరామ్ నాయక్,గూడూరు ఇంద్రసేనారెడ్డి,నర్రి నరసింహ,ఆత్కూరి రాములు,జక్కర్తి నరసింహ,గోధుమగడ్డ వెంకట్ రెడ్డి,ఎలిజాల శీను,ఏనుగు బుచ్చిరెడ్డి,బద్దం యాదయ్య గౌడ్,వీరమల్ల జంగయ్య గౌడ్ సురపల్లి శివాజీ,గుండె మల్లేష్ యాదవ్,కొర్ర నరేందర్ నాయక్,సామ వెంకట్ రెడ్డి,నెల్లికంటి శ్రీశైలం,గూడూరు మంజునాథరెడ్డి,కట్కూరి శ్రీకాంత్ గౌడ్,ముక్కెర్ల లింగస్వామి యాదవ్,చిలువేరు వెంకటేష్,సుర్వి





వెంకటేష్ గౌడ్,గూడేల్లి బాలరాజు,ఎలిమినేటి రాజేందర్ రెడ్డి,గోధుమ గడ్డ మహేందర్ రెడ్డి,సుర్వి శేఖర్ గౌడ్,సామ రఘుమారెడ్డి,గోపాల్,మారసాని సాయి,ఓర్సు విజయ్,తిరుమల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఒకే దేశం... ఒకే ఎన్నిక పై బీజేపీ సమావేశం..

యాదగిరిగుట్ట,మార్చి22(నిజంచెపుతాం) ఒకే దేశం.. ఒకే ఎన్నిక పై యాదగిరిగుట్ట మండలం సైదాపురం గ్రామంలో బీజేపీ మండల కన్వీనర్ శారాజి లక్ష్మయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ చందా మహేందర్ గుప్తా, బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు గుంటిపల్లి మహేశ్వరి సత్యనారాయణ హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఒకే దేశం.. ఒకే ఎలక్షన్ తో ఎన్నికల వ్యయం భారీగా తగ్గుతుంది దాంతోపాటు స్థిరమైన




ప్రభుత్వాలు ఏర్పడతాయని, వివిధ రాష్ట్రాల్లో వేర్వేరుగా ఎన్నికలు జరగడంతో అనేక సమస్యలు ఏర్పడుతున్నాయని,వన్ నేషన్ వన్ ఎలక్షన్ తో భారతదేశానికి కలిగే ప్రయోజనాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు గుంటిపల్లి సత్యనారాయణ, జిల్లా కౌన్సిల్ మెంబర్ మహేష్,జిల్లా కార్యవర్గ సభ్యుడు భరత్, మండల ప్రధాన కార్యదర్శి కర్రే శ్రీకాంత్,గజం సంతోష్,మండల ఉపాధ్యక్షులు కట్కం మనోహర్, డాక్టర్ ప్రవీణ్,సత్యనారాయణ,రాజు, చంద్రశేఖర్, గోపగాని ప్రసాద్, గుండా నర్సింలు, రమేష్, బూత్ అధ్యక్షులు నల్ల పోశెట్టి, శ్యామ్, గోవర్ధన్,బాలచారి, శేఖర్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేత

చౌటుప్పల్,మార్చి 22,(నిజం చెపుతాం): చౌటుప్పల్ మండల పరిధి ఆరెగూడెం గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా రెడ్డిబావి గ్రామానికి చెందిన యువకులు కొత్త వెంకట్ యాదవ్ ఆధ్వర్యంలో ఆరెగూడెం జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కొత్త వెంకట్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ.. భారత దేశ స్వాతంత్రం సాధన కోసం బ్రిటిష్ వారితో అనేక పోరాటాలు చేశారని,భారతదేశ స్వేచ్ఛ, స్వాతంత్రం కోసం పిన్న వయసులోనే బ్రిటిష్ పాలకుల చేత ఉరి తీయబడ్డారని, ఆయన ఆశయాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు.ఆయన స్వాతంత్ర పోరాట శైలి నేటి యువతకు ఆదర్శమని తెలిపారు. విద్యార్థులు పదవ తరగతి వార్షిక పరీక్షల్లో చక్కగా చదివి,ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు,ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు కొత్త వెంకట యాదవ్,పిశాచి శేఖర్ రెడ్డి,నూకల చంద్రశేఖర్ యాదవ్,నూకల సాయి యాదవ్, నూకల శివ యాదవ్,నందగిరి శ్రావణ్,నందగిరి మదన్,నందగిరి కార్తీక్,నందగిరి ప్రేమ్,ఉయ్యాల సచిన్,జొక్కల సాయి,తేజ,పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# నందనం చెరువు కట్టపై కంప చెట్లను తొలగించాలి

### - చెరువు అలుగు నుండి చెరువు చివరి వరకు రైతులు,వృత్తిదారుల ను తమ పొలాల వద్దకు వెళ్లడానికి రోడ్డు నిర్మాణం చెయాలి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 21(నిజం చెపుతాం)భువనగిరి మండల పరిధిలోని నందనం గ్రామ చెరువు కట్టపై కంప చెట్లను తొలగించి చెరువు అలుగు భాగము నుండి చివరివరకు గ్రామ రైతులు వృత్తిదారులు తమ పంట పొలాల దగ్గరికి వెళ్లడానికి రోడ్డు నిర్మాణం వెంటనే చేపట్టాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు,మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ,పల్లెర్ల అంజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం పోరు బాటలో కార్యక్రమంలో భాగంగా నందనం చెరువును పరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ,అంజయ్య మాట్లాడుతూ...గతంలో చెరువు అలుగుకట్టపై నుండి,కట్టకింది భాగం నుండి రైతులు,వ్యవసాయ కూలీలు,గీత కార్మిక కార్మికులు, మత్స్య కార్మికులు,వివిధ వృత్తులకు చెందిన వారు తమ బావుల దగ్గరికి, పంటపొలల దగ్గరికి,వృత్తిదారులు తాడిచెట్లు ఎక్కడానికి వివిధ పనుల రీత్యా పోవడానికి బాట ఉండేదని అన్నారు.నేడు చెరువు కట్టపై కంపచెట్లు బాగా పెరగడం,కట్ట కింద భాగంలో చెరువు తూమ్ దగ్గర కాలువ తీసి కల్వర్టు నిర్మాణం చేసినారు కానీ కల్వర్టుపైన స్లాబు వెయ్యక పోవడం వలన రాకపోకలకు సాగించడానికి ఇబ్బంది పడుతున్నారని అన్నారు. రైతులు తమ పొలాలకు పోవడానికి రెండు కిలోమీటర్ల దూరం పోయి తిరిగి రావలసి వస్తుందని దానివల్ల రైతులు,వృత్తిదారులు,వ్యవసాయ కూలీలు ఇబ్బందులను పరిష్కరించి చెరువు కట్టపైన,కింది భాగమున కంప చెట్లు తొలగించి ఈత,ఖర్జూర,వేప, తుమ్మ, మేడి చెట్లను పెంచుటకు ప్రభుత్వం బాధ్యత తీసుకొని హరితవనం కార్యక్రమంలో చెట్లు నాటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలపై డివిజన్ ఇంజనీరింగ్ ఇరిగేషన్ శాఖ అధికారి లావణ్యకి మెమోరండం ఇవ్వడం జరిగింది.ఇంకా ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శివర్గ సభ్యుడు ఏదునూరి



మల్లేష్,మండల కమిటీ సభ్యుడు కొండపురం యాదగిరి,శాఖ కార్యదర్శి కొల్లూరు సిద్ది రాజు,రైతు సంఘం మండల నాయకులు సింగిరెడ్డి భూపాల్ రెడ్డి, రైతులు నిమ్మల రమేష్, కడమంచి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్ వాస్తవానికి దూరంగా ఉంది .. బీజేపీ నేత చంద్రమోహన్

రాజపేట,మార్చి22(నిజంచెపుతాం) ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రతిపాదించిన వార్షిక బడ్జెట్ వాస్తవానికి దూరంగా ఉందని బీజేపీ రాష్ట్ర నాయకులు నీరటి చంద్రమోహన్ విమర్శించారు. శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. బడ్జెట్ సామాన్యులకు ఉపయోగంగా లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు, 66



పథకాలు, 420 హామీలతో కాలయాపన చేస్తుందని,అసెంబ్లీలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అబద్దాల వర్షం కురిపించారని కానీ సామాన్య ప్రజలకు న్యాయం చేసేలాగా బడ్జెట్ లేదన్నారు. నిరుద్యోగులను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని,ఈరోజు రైతులను కూడా తీవ్ర అన్యాయం చేసిందని. ఎన్నికల మేనిఫెస్టోలో మహిళలకు 2500 ఇస్తానని చెప్పి మోసం చేశారని, ప్రజలకు అరిచేతుల వైకుంఠం చూపించి ఈరోజు విస్మరించారని ఎద్దేవా చేశారు. కమ్యూనిస్టు పార్టీలు కాంగ్రెస్ పైన మొసలి కన్నీరు కారుస్తూ ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వగానే రైతులను మర్చిపోయిరని, కమ్యూనిస్టు పార్టీది పదే పదే ఊకదంపుడు ఉపన్యాసలే గాని రైతులకు న్యాయం చేయలేని పార్టీలు అని విమర్శించారు

## చర్లగూడెం రిజర్వాయర్ ను సందర్శించిన నారాయణపురం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి అక్బర్ అలీ

### - కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడుఏపూరి సతీష్

సంస్థాన్ నారాయణపురం,మార్చి22,(నిజం చెపుతాం):మునుగోడు నియోజకవర్గం చర్లగూడెం రిజర్వాయర్ సందర్శించిన సంస్థాన్ నారాయణపురం కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు ఎండి అక్బర్ అలీ, కాంగ్రెస్ పార్టీ మండలం మాజీ అధ్యక్షులు ఏపూరు సతీష్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెర్లగూడెం రిజర్వాయర్ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పూర్తి కాబోతోందని ఈ యొక్క రిజర్వాయర్ యొక్క నీటి వలన మునుగోడు నియోజకవర్గంలో ఫ్లోరైడ్ సమస్య తీరుతుందని,పంటలు సమృద్ధిగా పండుతాయి అని మునుగోడు నియోజకవర్గం అని సస్యశ్యామలమవుతుందని చెప్పుకొచ్చారు.ఈ





కార్యక్రమంలో నాయకులు మినుగు గోపాల్,అంతటి స్వామి,అబ్బన గోని వంశీ యాదవ్,రిపోర్టర్ సింగం కృష్ణ,తదితరులు,పాల్గొన్నారు.

## మునుగోడు మండలం బిజెపి కార్యకర్తల సమావేశానికి హాజరైన రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి

మునుగోడు మార్చి 22 (నిజం న్యూస్): మునుగోడు మండల విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ 6 గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వచ్చిన సంవత్సరానికే ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుందని అన్నారు ఏ గ్రామానికి వెళ్ళిన కాంగ్రెస్ ప్రభుత్వం పై రైతులు మహిళలు నిరుద్యోగులు తీవ్ర వ్యతిరేకత చూపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమం





మండల అధ్యక్షులు పెంబల్లా జానయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, జిల్లా కార్యదర్శి బొడిగె అశోక్ గౌడ్, రాష్ట్ర నాయకులు భవనం మధుసూదన్ రెడ్డి, ముంగి ధనంజయ, సర్పంచ్ పగిళ్ల భిక్షం జిల్లా అధికార ప్రతినిధి మాధవన్ నరేందర్ గౌడ్, యువ మోర్చా జిల్లా కార్యదర్శి పులకరం సైదులు, జిల్లా నాయకులు కర్నాటి లింగయ్య, మండల ప్రధాన కార్యదర్శి మండల ప్రధాన కార్యదర్శి అక్కినపల్లి సతీష్, మండల నాయకులు వివిధ మోర్చాల అధ్యక్షులు మరియు బూత్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు సీనియర్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

## కమలాకర్ ను సత్కరించిన.. డాక్టర్ కంకాల ఏలేందర్



యాదగిరిగుట్ట, మార్చి22(నిజంచెపుతాం)ఉస్మానియా యూనివర్సిటీ నుండి ప్రభుత్వ పాలన శాస్త్రంలో డాక్టరేట్ అవార్డు పొందిన జంగిటి కమలాకర్ ను, కురుమ విద్యార్థి ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ కంకాల ఎలేందర్ శనివారం యూనివర్సిటీ ప్రాంగణంలో శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు డాక్టర్ బర్ల మహేందర్, కుమార్, మీస వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## ట్యూషన్ విద్యార్థులకు ఉచిత బక్స్ పంపిణీ



ఆలేరు మార్చి 22 (నిజం చెపుతాం) సంఘమిత్ర స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ సంపత్ ఆధ్వర్యంలో ఉచితంగా ట్యూషన్ లు నిర్వహించి సంవత్సరం గడించిన సందర్భంగా ట్యూషన్ విద్యార్థులతో పాటు తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో ట్యూషన్ కి అధిక సంఖ్యలో విద్యార్థులు



రావాలని,విద్యార్థులకు కావలసిన బుక్స్ ను వారికి అందివ్వడం జరిగింది.తమ ట్యూషన్ కు వచ్చే విద్యార్థులు ఆ పాఠశాలలో ఎల్లప్పుడూ క్లాస్ ఫస్ట్ లో ఉండాలని కోరారు.అదేవిధంగా ప్రతి ట్యూషన్ లో 30 మంది విద్యార్థులు రావాడం సంతోషకరమని అన్నారు.అలాగే తల్లిదండ్రులు మాట్లాడుతూ విద్యార్థులకు ఉచిత ట్యూషన్ లు చెప్పించడం వలన,స్కూల్ నుండి ఇంటికి రాగానే,పాఠశాలలో చెప్పిన ఓం వర్క్ తోపాటు రాయడం,చదవడం,చురుగ్గా ఉంటున్నారని ఈ సందర్భంగా ఆ యొక్క సంస్థ వారికి తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రత్యేక అధికారుల పాలనలో కుంటుపడిన గ్రామాల అభివృద్ధి

### - జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం

ఆలేరు మార్చి 22 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలో ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమవేశనికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం హాజరై మాట్లాడుతూ గ్రామాలలో ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని అన్నారు.గ్రామాల్లో అనేక సమస్యలు పేరుకపోయి ప్రత్యేక అధికారుల పాలనలో పారిశుద్ధ్యం పడకేసిందని,వీధి లైట్లు లేక,పరిశుభ్రత లేక,కుక్కలు,కోతుల బెడద తో ప్రజలు అనేక అవస్థలు పడుతున్నా ప్రత్యేక అధికారుల పాలనలో పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారుపటేల్ గూడెం,శ్రీనివాసపురం గ్రామాలలో త్రాగునీరు లేక,గ్రామపంచాయతీ నుండి మిషన్ భగీరథ వాటర్ సప్లై లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ అన్నారు.వెంటనే అధికారులు పట్టించుకుని నీటి ఎద్దడిని తీర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు లేక గ్రామాల పరిస్థితి అస్తవ్యస్తంగా ఉన్నదని,తక్షణమే ప్రభుత్వం పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు

# ఘనంగా రాకేష్ వర్మ జన్మదిన వేడుకలు



(నిజం చెవుతాం)బావట్ల రాజకీయ చరిత్రలో తనదైన ఒక ముద్ర వేసిన బాపట్ల ఎమ్మెల్యే వేగేసేన నరేంద్ర వర్మ రాజు కుమారుడు యువ నాయకుడు, సేవా తత్పరుడు, భావితరాల భవిష్యత్తు కోసం కొత్త పరిశ్రమల స్థాపిస్తూ తనదైన ఒక పందా లో దూసుకుపోతున్న యువ నాయకుడు, బాపట్ల పార్టీ గెలుపులో కీలక పాత్ర పోషించిన రాకేష్ వర్మ కి పుట్టినరోజు శుభాకాంక్షలు అంటూ తమ అభిమానాన్ని తెలియజేసిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, ఈ సందర్భంగా వారు తమ అభిమానాన్ని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే నరేంద్రవర్మ రాజు వారి కుమారుడు రాకేష్ వర్మతో కలిసి కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొని శాలువాతో సన్మానించి తమ అభిమానాన్ని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ బాపట్ల నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు హైమావతి, కూచిపూడి ఝాన్సీ రాణి, వేమవరపు సుజాత, ఇందు, నజ్మా, లుదియా, జయ, ఆనంద్, కొండలు, జీవన్, జాషువా తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థి దశ నుంచి చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి

## న్యాయమూర్తి శ్రీమతి డాక్టర్ లీలా శ్యాం సుందరి.




నిజం చెపుతాం పత్రిక స్పెషల్ బ్యూరో (కాకినాడ జిల్లా): విద్యార్థి దశ నుండి, చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని కాకినాడ జిల్లా పిఠాపురం కోర్టు న్యాయమూర్తి శ్రీమతి డాక్టర్ లీలా శ్యాం సుందరి అన్నారు. కాకినాడ జిల్లా, పెదపూడి మండలం, పెద్దాడ గ్రామ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళా సంరక్షణ, న్యాయశాఖ లో చట్టాలపై పెదపూడి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థుల కు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లీలా శ్యాం సుందరి మాట్లాడుతూ చట్టాలలో ఎన్నో మార్పులు తీసుకురాగా, దానిలో భాగంగా, రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం గౌరవ హైకోర్టు ఆదేశాల మేరకు, ఫోక్సో చట్టంపై బాలికలకు అవగాహన కల్పించారు. బాలికలపై జరిగే నేరాలు మరియు శిక్షలు, బాలికలు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయం పై విద్యార్థులకు సంపూర్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో, పెదపూడి ఎస్సై శ్రీ రామారావు, పోలీస్ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయులు, బాలికలు, బాలురు, మహిళా పోలీసులు, మహిళలు పాల్గొన్నారు.

# మచిలీపట్నంలో అదనపు కోర్టును ఏర్పాటు చేయాలి



## - మచిలీపట్నం బార్ అసోసియేషన్.

మచిలీపట్నం,మార్చి 22,నిజం న్యూస్ కృష్ణా జిల్లా బ్యూరో.కృష్ణా జిల్లా మచిలీపట్నంలో నూతన కోర్టులను ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి, కృష్ణా జిల్లా పరిపాలనా శాఖ జడ్జి జస్టిస్ రావినాథ్ తిలహరి కి మచిలీపట్నం బార్ అసోసియేషన్ సభ్యులు విజ్ఞప్తి చేశారు.శనివారం జస్టిస్ తిలహరి మచిలీపట్నం విచ్చేసిన సందర్భంగా బార్ అసోసియేషన్ సభ్యులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు.మచిలీపట్నం నుండి తరలిపోతున్న కోర్టులగురించి,న్యాయ ఆదులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయనదృష్టికి తీసుకు వచ్చారు.అలాగే న్యాయశాఖ సిబ్బంది హైకోర్టు జస్టిస్ ను కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు.ఈ సందర్భంగా జస్టిస్ తిలహరిని అసోసియేషన్ తరుపున సత్కరించారు.అదేవిధంగా జస్టిస్ ను మర్యాద పూర్వకంగా కలిసిన వారిలో కృష్ణా జిల్లా జడ్జి ఎస్.అరుణ సారిక,మొదటి అదనపు జిల్లా అధ్యక్షులు చిన్నం శెట్టి రాజు,కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ,జిల్లా ఎస్పీ గంగాధర రావు, ప్రోటోకాల్ ప్రకారం స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మచిలీపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షులు బూరగడ్డ అశోక్ కుమార్,ప్రధాన కార్యదర్శి సిద్దినేని శ్రీ సత్యబాబు,మాజీ అధ్యక్షుడు లంకి శెట్టి బాలాజీ,సీనియర్ న్యాయవాది సొడిశెట్టి బాలాజీ రావు,తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# చిత్ర కళా నైపుణ్యంతో జీవన వికాసం

## - మాజీ శాసనసభ్యులు రౌతు సూర్యప్రకాష్...

నిజం చెపుతాం పత్రిక స్పెషల్ బ్యూరో (ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా): చిత్ర కళా రంగంలో సాధించిన నైపుణ్యం మనిషి జీవన వికాసానికి దోహదం చేస్తుందని రాజమండ్రి మాజీ ఎమ్మెల్యే,
రుడా మాజీ చైర్మన్, వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రౌతు సూర్యప్రకాశరావు అన్నారు.క్రియేటివ్ వరల్డ్ ఆధ్వర్యంలో కళాస్మృతి పేరితో దివంగత చిత్ర కళా కారుడు గువ్వల కెనడీ స్మృత్యర్థం శనివారం రాజమండ్రి స్థానిక గౌతమి ఘాట్ లోని చాంబర్ ఆఫ్ కామర్స్ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన రెండు రోజుల చిత్ర కళా ప్రదర్శనను రౌతు సూర్యప్రకాశరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.సాంకేతికంగా మనం ఎంత ఎదిగినా, సహజ సిద్ధమైన చిత్ర కళా ప్రదర్శనను చూసినప్పుడు పొందే అనుభూతి మధురంగా ఉంటుందని, అది ఎందులోను దొరకదని వివరించారు. ఎం.ఎఫ్.హుస్సేన్ చిత్రించిన చిత్ర పటం 120 కోట్లకు అమ్ముడయ్యిందంటే చిత్ర కళా నైపుణ్యం ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు అన్నారు. కెనడీ చిత్రించిన కొన్ని కళా చిత్రాలను దామెర్ల రామారావు ఆర్ట్ గ్యాలరీలో పెట్టేందుకు పెద్దలతో కలిసి కృషి చేస్తానని చెప్పారు. ఎందరో కళాకారులు జన్మించిన రాజమండ్రిలో గువ్వల కెనడీ





చిత్రించిన కళా ఖండాలు అద్భుతమైనవని గుర్తు చేశారు. కెనడీ చిత్ర కళా వారసత్వాన్ని వారి భార్య, పిల్లలు కొనసాగించడాన్ని ఆయన అభినందించారు.ఈ సందర్భంగా కళా స్మృతి 2025 పేరిట ముద్రించిన బుక్ లెట్ ను రౌతు సూర్యప్రకాశరావు ఆవిష్కరించారు. కళాకారుల స్మృతిని చిరస్థాయిగా నిలిపేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కళా స్మృతి నిర్వాహకులు గువ్వల పద్మ, గువ్వల హిమబిందు వర్మ మాట్లాడుతూ మొబైల్ ఫోన్ల సంస్కృతి లో మన చారిత్రక చిత్ర కళా నైపుణ్యం ఆదరణ కోల్పోవడం మంచి పరిణామం కాదన్నారు.భవిష్యత్ తరాలకు మన సంస్కృతిలో భాగమైన చిత్ర కళా నైపుణ్యాన్ని తెలియ చేసేందుకే ఈ చిత్ర కళా ప్రదర్శనను ఏర్పాటు చేసినట్లు హిమ బిందు వర్మ చెప్పారు. క్రియేటివ్ ఆర్ట్ వరల్డ్ ను స్థాపించి 20 ఏళ్ళు అయిందని ఆమె గుర్తు చేశారు. అందరూ ఈ చిత్ర కళా ప్రదర్శనను తిలకించి సహకారం అందించాలని కోరారు.ఆదివారం కూడా చిత్ర కళా ప్రదర్శన జరుగుతుందని ఆమె వివరించారు. ప్రదర్శనతో పాటు విక్రయాలు కూడా ఉన్నాయని చెప్పారు. చిత్ర కళా ప్రదర్శనలో ఎకర్లిక్, ఆయిల్ పెయింట్స్, వాటర్ కలర్స్, పెన్సిల్ స్కెచ్, ట్రెడిషనల్ ఆర్ట్ చిత్రాలను ఉంచామని తమ సంస్థలోని 26 మంది కళాకారులు విభిన్న రీతుల్లో చిత్రించిన చిత్రాలను ప్రదర్శనలో ఉంచామని వివరించారు. మరిన్ని వివరాలకు తనను (హిమబిందు)8123887582 నెంబరు లో సంప్రదించవచ్చు అని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వాకచర్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నేడే కళాకారులకు జిల్లాస్థాయి అవార్డులు

## - కళా ప్రవీణ 2025 పురస్కారాలు...

నిజం చెపుతాం పత్రిక స్పెషల్ బ్యూరో డాబా గార్డెన్స్ (విశాఖపట్నం): కళాకారుల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం విశాఖ జిల్లాలోని అత్యంత ప్రతిభ కనబరిచిన కళాకారులకు "కళా ప్రవీణ 20 25" పురస్కారాలతో సత్కరిస్తున్నట్లు సంఘం గౌరవ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు అధ్యక్షులు కే జనార్ధన్, పేర్కొన్నారు.ఈ మేరకు శనివారం వి జేఎఫ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విశాఖ జిల్లా నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన కళాకారులను ఎంపిక చేసి సుబ్బలక్ష్మి కళ్యాణ మండపంలో అత్యంత ఘనంగా జరిగే కార్యక్రమంలో ఈ అవార్డులను ప్రధానం చేస్తున్నట్లుతెలిపారు.విభిన్న కళా రంగాలకు చెందిన కళాకారులు సుమారు 2000 మంది ఈ సంఘంలో సభ్యులుగా ఉన్నారన్నారు. కళాకారుల్లో ఐక్యతను పెంపొందించేందుకు వనభోజన మహోత్సవాలు, ఉగాది పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమాలు గత పదేళ్లుగా నిర్వహిస్తున్నామన్నారు. ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత సినీ నిర్మాత కంచర్ల అచ్చుతరావు సహకారంతో ఆదివారం






అవార్డులు అందుకుంటున్న వారిలో జబర్దస్త్ సత్తిపండు, ప్రముఖ పౌరాణిక నటులు కే.సత్య నాయుడు, హాస్య కళా రంగంలో అనేక రికార్డులు నెలకొల్పిన ఇమంది ఈశ్వరరావు, పద్మ విభూషణ్ వెంకట చినసత్యం శిష్యుడు డాక్టర్. లలిత కుమార్ గుప్తా, ప్రముఖ కొరియోగ్రాఫర్ వాసుదేవరావు, సీనియర్ గిటారిస్ట్ డేనియల్, ఇంద్రజాలికుడు అక్తర్ హుస్సేన్, అంతర్జాతీయ జానపద నృత్య కళాకారిణి ఎన్.జోషిత, సీనియర్ మిమిక్రీ ఆర్టిస్ట్ మల్లవరపు చిరంజీవి, సీనియర్ సింగర్ అనపర్తి సునీత, యువ శాస్త్రీయ నృత్య శిక్షకురాలు ఆర్. జీవన కిరణ్మయి, మాత కళాపీఠం పల్లి నాగభూషణం, ఆధ్యాత్మిక సేవకుడు కొంద్రు రామారావు, క్రియేటివ్ ఆర్టిస్ట్ డి. శ్రీనివాసరావు, భవదీయం ఆలయ సేవల ట్రస్ట్ కోలాట కళాకారిణి పాకాలపాటి ధనలక్ష్మి లు వున్నారని తెలిపారు. ఈ పాత్రికేయుల సమావేశంలో ఇంటర్నేషనల్ కొరియోగ్రాఫర్ ఆర్. నాగరాజ్ పట్నాయక్, సినీ డైరెక్టర్ యాదకుమార్, నంది అవార్డు గ్రహీత ఎం. శివజ్యోతి, ఈటీవీ పాడుతా తీయగా ఫెమ్ కీబోర్డ్ ప్లేయర్ మనోహర్ ప్రసాద్, ధనునుజయ పట్నాయక్, కే. రమణారావులు పాల్గొన్నారు.

# ప్రతిష్టాత్మకంగా ఆదరణ-3...

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) మార్చి 22: రాష్ట్ర ప్రభుత్వం బీసీ వృత్తులను ప్రోత్సహించేందుకు ప్రతిష్టాత్మకంగా ఆదరణ-3 పథకాన్ని ప్రారంభిస్తుందని దీనికి సంబంధించి బీసీ సంఘాల నేతలతో సమావేశం జరిగిందని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి చెప్పారు. దీనికి సంబంధించిన వివరాలను కలెక్టర్ షాన్ మోహన్ విలేకరులకు శనివారం కలెక్టరేట్లోని వివేకానంద హాలులో సమావేశం నిర్వహించి వెల్లడించారు. ఈ సందర్భంగా కలెక్టర్ షాన్ మోహన్ మాట్లాడుతూ ఆదరణ-3 ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం వెయ్యి కోట్ల రూపాయలు కేటాయించిందని దీని అమలు నిమిత్తం బీసీ వృత్తిదారులను ఆర్థిక బలోపేతం చేసేందుకు తగిన సలహాలు సూచనలను ఆయా సంఘాల నాయకుల నుంచి స్వీకరించామన్నారు. వాళ్ల నుంచి స్వీకరించిన సలహాలు, సందేహాలను రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవిస్తామని చెప్పారు. వెనకబడిన తరగతుల సంక్షేమ సేవా సంస్థ కార్యదర్శి ఎస్ సత్యనారాయణ మాట్లాడుతూ ఆదరణ-3 పథకంలో నూతనంగా సాంకేతికలను జోడించే విధంగా వృత్తులను ప్రోత్సహిస్తామని చెప్పారు. ఎమ్మెల్యేలు నిమ్మకాయల చినరాజప్ప, వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు), ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీలు మాట్లాడుతూ బీసీల అభ్యున్నతి కోసం




టీడీపీ ప్రభుత్వం నిరంతరం కొత్త ఆలోచన చేస్తుందని, టీడీపీ బీసీల ప్రభుత్వంగా ఉందన్నారు. ఈనెల 24వ తేదీ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఉన్న వికాస కార్యాలయంలో ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నామని మేళా ద్వారా 3269 పక్క ఉద్యోగాలు ఇవ్వనున్నట్లు చెప్పారు. వీటిలో ఇంట్లో ఉండి పనిచేసుకునే ఉద్యోగం విధానాన్ని కూడా (వర్క్ ఫ్రం హొం) కల్పిస్తున్నట్లు చెప్పారు. దీనికి వివిధ అంతర్జాతీయ స్థాయి కంపెనీలు హాజరవుతున్నట్లు తెలిపారు. పీజీ, డిగ్రీ, ఇంజనీరింగ్ చదివిన విద్యార్థులు ఈ జాబ్ మేళాను ఉపయోగించుకోవాలని కలెక్టర్ కోరారు. అలాగే రానున్న వేసవిలో ఏర్పాటు చేయనున్న చలివేంద్రాలకు దాతలు ఎవరైనా సహకరిస్తే తెలియజేయాలని కలెక్టర్ చెప్పారు. అనంతరం ఆదరణ-3 పథకంనకు సంబంధించిన వివరాలను వెనకబడిన తరగతుల సేవా సంఘం మేనేజింగ్ డైరెక్టర్ ఎ మల్లికార్జున వివరాలను వెల్లడించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ హెచ్ఎస్ భావన, వికాస పీడి కే లచ్చారావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉద్యోగ మేళా గోడపత్రికను ఆవిష్కరించారు.

# ఐదవ సెమిస్టరు ఫలితాల్లో అదరగొట్టిన లయన్ జి.వి.రావు మోడరన్ డిగ్రీ కాలేజీ విద్యార్థులు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం) చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో )మార్చి 23..నిజం చెపుతాం న్యూస్...ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఐదవ సెమిస్టరు ఫలితాల్లో రామచంద్రపురం పట్టణం లయన్ జి. వి.రావు మోడరన్ డిగ్రీ కాలేజీ బి.ఎస్.సి. విద్యార్థులు అత్యుత్తమ గ్రేడ్ పాయింట్లు సాధించి యూనివర్సిటీ టాపర్స్ గా నిలిచారు. ఈ ఫలితాల్లో 28మంది విద్యార్థులు 9 నుండి 9.8 గ్రేడ్ పాయింట్స్ సాధించడం విశేషం. ఈ సందర్భంగా శనివారం అందుబాటులో ఉన్న విద్యార్థులతో మోడరన్ విద్యాసంస్థల ప్రాంగణంలో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి వి రావు మాట్లాడుతూ....తమ విద్యార్థులు 28 మంది ఈ ఘనత సాధించి యూనివర్సిటీ టాపర్స్ గా నిలవడం చాలా అభినందనీయమైన విషయం అని అన్నారు. అభినందన సభలో సుమారు 15 మంది విద్యార్థులు పాల్గొన్నారని, మిగతా విద్యార్థులు వివిధ రాష్ట్రాల్లో ఇంటర్న్ షిప్, పీజీ కోర్సులు అధ్యయనం చేస్తున్నారని పేర్కొన్నారు. డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... ప్రణాళికబద్ధమైన అకాడమిక్ షెడ్యూల్, అత్యుత్తమ బోధన తమ విద్యార్థులు టాపర్స్ గా నిలవడానికి దోహదం చేశాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా టాపర్స్ ని మోడరన్ డిగ్రీ కాలేజ్ అకాడమిక్ డైరెక్టర్ కె. సాయిరాం చౌదరి, అధ్యాపక బృందం అభినందించారు




Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# మహిళలు భద్రతకు టీమ్స్, శక్తి యాప్ రక్షణ కవచం

**- ప్రతీ ఒక్క మహిళ ఫోన్లో నిక్షిప్తం చేసుకుని ఆపద సమయంలో పోలీసు వారి తక్షణ సహాయం పొందగలరు - జిల్లా ఎస్పీ శ్రీ జి.బిందు మాధవ్, ఐపీఎస్.**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) మార్చి 22 :- ఉదయం జిల్లా పోలీస్ కార్యాలయం నందు శక్తి టీమ్స్ కాకినాడ జిల్లా ఎస్పీ ప్రారంభించినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళలు, బాలికలు భద్రత కొరకు శక్తి టీమ్స్, శక్తి యాప్ లను ప్రవేశపెట్టింది.ఈ యాప్ ప్రధానంగా మహిళలపై జరిగే వేధింపులు, అత్యాచారాలు, మరియు ఇతర హింసాత్మక సంఘటనలను నివారించటానికి ఎంతగానో ఉపయోగపడుతుందికావున కాకినాడ జిల్లాలో ప్రతీ ఒక్క మహిళ, గృహిణిలు విద్యార్థినిలు, బాలికలు మీ యొక్క ఫోన్లు నందు ఈ శక్తి యాప్ ను నిక్షిప్తం చేసుకుని ఆపద సమయంలో పోలీసు వారి తక్షణ సహాయం, సహకారం పొందగలరని కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ జి.బిందు మాధవ్, ఐపీఎస్ తెలిపారు. కాకినాడ జిల్లాలో 4 బృందాలుగా శక్తి టీమ్స్ పని చేస్తాయని వీటిలో కాకినాడ సబ్ డివిజన్ పరిధిలో-3 ,పెద్దాపురం సబ్ డివిజన్ పరిధిలో -1 పనిచేస్తాయని తెలిపారు. ప్రతి బృందానికి మహిళా సబ్ ఇన్స్పెక్టర్ ఇన్చార్జిగా ఉండి పర్యవేక్షిస్తారని తెలిపారు. స్కూల్స్ , కళాశాలలు విడిచి పెట్టే సమయంలో, మహిళలు,బాలికలు ఉదయం వాకింగ్ సమయంలో మహిళల బాలికలకు భద్రత మరియు రక్షణ కల్పిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో శక్తి యాప్ కు సంబంధించి "శక్తి యాప్" లోగోను ట్రైని ఏ ఎస్ పి కుమారి.





సుస్మిత, ఐపీఎస్., ట్రైనీ డిఎస్పీ కుమారి జీవన, ఏపీపిఎస్ ., జిల్లా ఎస్పీ శ్రీ జి బిందుమాధవ్ ఐపీఎస్ కి అందించారు ఈ కార్యక్రమంలో జిల్లాలో శక్తి బృందాలకు కేటాయించిన 30 శక్తి పెట్రోలింగ్ వాహనాలను జిల్లా ఎస్పీ జండా ఊపి ప్రారంభించారు. ఈ శక్తి బృందాలు మహిళా మరియు బాలికల రక్షణ మరియు భద్రత విషయంలో అవసరమైతే బాడీవార్న్ కెమెరాస్ ఉపయోగిస్తారని తెలిపారు. ప్రజలు ఎక్కువగా చేరే ప్రాంతాలలో, మహిళలు మరియు బాలికలు రక్షణ మరియు భద్రత కల్పించే విధంగా " డ్రోన్" వినియోగిస్తామని తెలిపారు. ఈ శక్తి బృందాలు మహిళా మరియు బాలికల రక్షణ విషయంలో బాధ్యతలు నిర్వహించే క్రమంలో అవసరమైతే దగ్గరలో గల పోలీస్ స్టేషన్ నందు సహాయం తీసుకోవాలని తెలిపారు. మహిళా మరియు బాలికల ఎక్కువగా చేరే ప్రాంతాలలో మహిళలకు సంబంధించి చట్టాలను, వాళ్ల రక్షణ కొరకు ఏర్పాటు చేయబడిన హెల్ప్ లైన్ నెంబర్లను, డ్రగ్స్, సైబర్ నేరాలు వంటి వాటిపై తెలియపరచి, పిల్లలకు గుడ్ టచ్ -బ్యాడ్ టచ్ వంటి వాటిపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ శక్తి యాప్ మహిళలు బాలికలు వాళ్ల ఫోన్లలో ఎక్కువగా నిక్షిప్తం (డౌన్లోడ్) చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఏ ఆర్ శ్రీ శ్రీనివాసరావు, ఎస్ డి పి ఓ కాకినాడ శ్రీ మనీష్ దేవరాజ్ పాటిల్, ఐపీఎస్.,, ఎస్ డి పి ఓ పెద్దాపురం శ్రీ శ్రీ హరి రాజు, ట్రైనీ ఏ ఎస్ పి కుమారి. సుస్మిత, ఐపీస్. ట్రైనీ డీస్పీ కుమారి.జీవన, ఏపీపీఎస్ ., ఇన్స్పెక్టర్ మహిళా పోలీస్ స్టేషన్ శ్రీ రామచంద్రరావు, కాకినాడ పట్టణ ఇన్స్పెక్టర్లు, మహిళా సబ్ ఇన్స్పెక్టర్లు శ్రీమతి లలితాదేవి, శ్రీమతి లక్ష్మీకాంతం, శ్రీమతి దుర్గాదేవి మరియు మహిళ ఏ ఎస్ ఐ హెచ్ సి ఎస్ పీసీ ఎస్ , హెచ్ సి ఎస్ మరియు అంగన్వాడీలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమము శ్రీ పి.రామచంద్రరావు, ఇన్స్పెక్టర్, మహిళా పోలీస్ స్టేషన్ కాకినాడ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.

# మూడో జాబితా నామినేటెడ్ పోస్టుల భర్తీకి సిద్ధం అవుతున్న ఏపీ ప్రభుత్వం

**- దేవాలయాల పాలక మండళ్లపై కసరత్తు పూర్తి**
**- సిద్ధమౌతున్న 222 మార్కెట్ యార్డ్ కమిటీల జాబితా.**
**- చైర్మన్ పదవులకు 2 నుంచి 3 పేర్ల ప్రతిపాదనలు.**
**- ఈ వారంలో పదవుల భర్తీకి సన్నాహాలు.**

నిజం చెపుతాం పత్రిక స్పెషల్ బ్యూరో (అమరావతి): రాష్ట్రంలో పలు ప్రముఖ దేవాలయాల పాలక మండళ్లను భర్తీ చేసేందుకు కూటమి ప్రభుత్వం కార్యాచరణను సిద్ధం చేసింది. ఇప్పటికే పాలకమండళ్ల నియామకంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వద్దకు పూర్తిస్తాయి నివేదిక చేరింది. తెలుగుదేశంతో పాటు బీజేపీ, జనసేన పార్టీలిచ్చిన సిఫార్సుల జాబితా ముఖ్యమంత్రి చంద్రబాబు వద్దకు చేరినట్టు సమాచారం. మొత్తం 21 ప్రముఖ ఆలయాలకు పాలకమండళ్లను నియమించనున్నారు. దేవాలయ కమిటీ చైర్మన్ తో పాటు సభ్యులను కూడా నియమించేందుకు రంగం సిద్దమైంది.సిద్ధమౌతున్న మార్కెట్ యార్డ్ కమిటీలు వ్యవసాయ మార్కెట్ కమిటీలను నియమించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పూర్తిస్థాయి కసరత్తును మొదలుపెట్టారు. ఏప్రిల్ మొదటి వారంలోగా మార్కెట్ యార్డ్ చైర్మన్ల నియామకాలను చేపట్టేందుకు కార్యాచరణను సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే మార్కెట్ కమిటీల నియామకాలకు సంబంధించిన ప్రక్రియ మొదలైంది. ప్రతి జిల్లా నుంచి నివేదికలు తెప్పించుకుంటున్న అధిష్టానం రిజర్వేషన్ల ఆధారంగా పదవులను భర్తీచేయనుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీలతో పాటు ఓసి లకు సమన్యాయం జరిగేలా సీఎం చంద్రబాబు కసరత్తు చేస్తున్నారు. జిల్లాల వారీగా రిజర్వేషన్లకు సంబంధించిన నివేదికలు సిద్ధమౌతున్నాయి. మహిళలకు కూడా అగ్రి కల్చరల్ మార్కెట్ కమిటీ చైర్మన్లతో పాటు డైరెక్టర్ల పదవులు




దక్కనున్నాయి. రాష్ట్రం లో 222 మార్కెట్ కమిటీలు ఉండగా వీటన్నిటికీ చైర్మన్ లతో పాటు 15 మంది సభ్యులను ప్రభుత్వం నియమించనుంది. 50 శాతానికి పైగా పదవులు ఎస్సీ, ఎస్టీ బీసీలకు ఇచ్చేలా ప్రణాళిక సిద్ధమైనట్టు తెలుస్తోంది.

# పైన పరీక్షా కేంద్రం - క్రింద శబ్దాల మోత

**- ఇబ్బంది పడుతున్న విద్యార్థులు**
**- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న తల్లి తండ్రులు**

మచిలీపట్నం,మార్చి 22, నిజం న్యూస్ కృష్ణా జిల్లా బ్యూరో.విద్యార్థి జీవితంలో పదవ తరగతికి ఒక ప్రత్యేక స్థానం వుంటుంది. ఏ విద్యార్థి అయినా పదవతరగతి లో మంచిమార్కులు తెచ్చుకోవాలని ఆశిస్తాడు.విద్యార్థి భవిష్యత్తును నిర్ణయించేది పదవతరగతి పరీక్షలే అన్న విషయం తెలిసిందే.అటు తల్లి తండ్రులు ఇటు విద్యార్థులు కూడా పదవతరగతి అంటే చాలు చాలా వత్తిడికి లోనవ్వటం పరిపాటి.విద్యార్థి భవిష్యత్తును నిర్ణయించేది కూడా పదవతరగతి అంటే ఎటువంటి అతిశయోక్తి లేదు.ఇంటర్,డిగ్రీ, పీజీ,బి.టెక్ ,ఎం.టెక్ వంటి తదుపరి చదువులకు పునాది వంటిది ఈ పదవతరగతి.అటువంటి కీలకమైన టెన్త్ పరీక్షల సమయంలో విద్యార్థులు ఎంత ప్రశాంతంగా వుండాలి.పరీక్షలు రాసేటప్పుడు విద్యార్థి ప్రశాంతంగా పరీక్షలు వ్రాస్తే ఎలాగుంటుంది.ఆలా కాకుండా శబ్దాలు,మోతలు మధ్య పరీక్ష రాయాలంటే ఈవిధంగా వుంటుంది.రాష్ట్రంలో ఈ నెల 17 నుండి పదవతరగతి పరీక్షలు ప్రారంభ మయ్యాయి.అందులో భాగంగా కృష్ణా జిల్లా లో సైతం పరీక్షలు జరుగుతున్నాయి.కానీ కృష్ణా జిల్లా ప్రధాన కేంద్రం మచిలీపట్నంలో ఏర్పాటు చేసిన ఒక పరీక్షా కేంద్రంలో పరీక్ష రాసే విద్యార్థులకు అసలు పరీక్ష కంటే,కొసరు పరీక్ష ఎదురయ్యింది.స్థానిక జగన్నాథ పురంలో ఉన్న బ్రిగేడ్ హైస్కూల్ లో పదవతరగతి పరీక్షా కేంద్రాన్ని విద్యా శాఖ ఏర్పాటు చేసింది.పట్టణంలో. ఉన్న ఇతర పరీక్షా కేంద్రాల సంగతి ఏమిటోగాని,ఈ పరీక్షా కేంద్రాన్ని చూసి తల్లి తండ్రులు ముక్కున వేలేసుకునే పరిస్థితి ఎదురయ్యింది.ఇది పరీక్షా కేంద్రమా లేక మార్కెట్ కేంద్రంగా ఉన్న ప్రాంతమా అని విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఒక పక్క మెడమీద విద్యార్థులు పరీక్షలు వ్రాస్తుంటే,మరోపక్క అదే భవనం క్రింద వున్న షాపుల్లో పనులు జరుగుతున్నాయి.ఈ పరీక్షా కేంద్రం చుట్టూ కూడా వివిధ రకాల పనులు జరిగే షాపులే వున్నాయి.పదవతరగతి పరీక్షలు ఉదయం 9.30 గంటలకు




ప్రారంభ మవుతున్నాయి.అదేశమయానికి భవనం క్రింద షాపులు తెరుచుకుంటున్నాయి.ఈ షాపుల్లో వడ్రంగి పని చేసేవారు, ఐరెన్ షాపు,తదితర షాపులు వున్నాయి.వాస్తవంగా ఈ షాపు యజమానులు వారిపని వారు చేసుకుంటున్నారు.వారికి పరీక్షలతో ఎటు వంటి సంబందం లేదు.వారి వృత్తులు వారు చేసుకుంటున్నారు.కానీ విద్యాశాఖ అధికారుల బుద్ధి ఏమయ్యిందని తల్లి తండ్రులు ప్రశ్నిస్తున్నారు.పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేసే టప్పుడు కనీసం తనిఖీలు కూడా చెయ్యరా అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రశాంతమైన వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు వ్రాయాల్సి వుండగా,శబ్దాల మోతల మధ్య ఎలా రాస్తారని ప్రశ్నిస్తున్నారు.విద్యా శాఖ అధికారుల నిర్లక్ష్యానికి ఇది పరా కాష్టం అని మండిపడుతున్నారు.ఎంత దారుణం అంటే పరీక్ష 9.30 కి అంటే అరగంట ముందునుంచే విద్యార్థులు పరీక్షా కేంద్రానికి వస్తుంటారు.అటువంటి సమయంలో కూడా లోపలికి వెళ్ళే గేటు ప్రక్కనే షాపులోకి లారీ నుండి సరుకు ఎక్కించటం,దించటం చేస్తున్నారంటే అక్కడ వాతావరణం ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.పదవతరగతి పరీక్షా కేంద్రాల వద్ద సహజంగానే 144 సెక్షన్




వుంటుంది.జనాలు గుమికూడి వుండటం,ఎక్కువసేపు నిల బడటం నిషేధం.కానీ ఈ పరీక్షా కేంద్రం వద్ద అటువంటివి మినహాయింపు వుందేమో అని తల్లి తండ్రులు వ్యంగ్యం గా వ్యాఖ్యానిస్తున్నారు.ఎప్పుడూ చూసినా హడావుడి,పెద్ద పెద్ద శబ్దాల మోత .అసలు ఇది పరీక్షా కేంద్రమేనా అని ఆశ్చర్యపోతున్నారు.కనీసం పరీక్షలు జరిగే సమయాల్లో అన్న షాపులు తెరవకుండా చూడాలని,విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని తల్లి తండ్రులు డిమాండ్ చేస్తున్నారు.ఈ పరీక్షా కేంద్రంలో దాదాపు 150 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాస్తున్నారు.ఈ సమస్య గురించి విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లిన్నా పట్టించుకోవడంలేదని విద్యార్థులు తల్లితండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఎంతో సున్నిత మైన విషయాన్ని విద్యాశాఖ నిర్లక్ష్యం వహించడం చాలా దురదృష్టకరం.ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి పరీక్షా సమయాల్లో విద్యార్థులకు ఇబ్బంది లేకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# బలభద్రపురం గ్రామ ప్రజలకు ప్రమాదంకరంగా మారిన క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకునేలా ఎమ్మెల్యే నల్లమిల్లి కృషి

**- వైద్య యంత్రాంగాన్ని కదలించిన ఎమ్మెల్యే**
**- ఆఘమేఘాల పై స్పందించిన ప్రభుత్వం**

నిజం చెపుతాం బిక్కవోలు ప్రతినిధి మార్చి 22తూర్పుగోదావరి జిల్లాబిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామ ప్రజలకు ప్రమాదంకరంగా మారిన క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకునేలా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కృషి చేశారు.ఆఘమేఘాల పై ప్రభుత్వం స్పందించేలాచేసి జిఎస్ఎల్ హాస్పిటల్, స్వతంత్ర హాస్పిటల్ సహకారం కోరి నేడు గ్రామంలో 20 వైద్య బృందాలు పర్యటించేలా చేశారు ఇంటింటికీ సర్వే చేసి వైద్య పరీక్షలు నిర్వహణ వ్యక్తిగతంగా పర్యవేక్షించారు ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూబలభద్రపురం గ్రామంలోని ప్రజలు గత రెండు సంవత్సరాలుగా క్యాన్సర్ వ్యాధి బారిన పడుతున్నారన్న విషయం వెలుగులోకి రావడం,అదే సమయంలో కిడ్నీ సంబంధిత వ్యాధులతో కూడా ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్న సంగతి కూడా వెలుగులోకి వచ్చింది నిన్నటి రోజున గ్రామంలోని నలుగురు చిన్న పిల్లలకు అతి అరుదైన కాలేయ సంబంధిత వ్యాధి రావడం అనేది ఆందోళన చెందవలసిన విషయమన్నారు వారిలో ఒక బాలుడికి లివర్ ట్రాన్స్ పర్టేషన్ జరిగింది. అతని తల్లిదండ్రులు రూ 75 లక్షలు ఖర్చు చేసారు. మరో ముగ్గురు చిన్న పిల్లలు అదే రకమైన వ్యాధితో ఇబ్బంది పడుతున్నారన్నారు ఈఒక్క గ్రామంలో ఇన్ని రకాల వ్యాధులు ఎందుచేత ప్రబల్లుతున్నాయి,దీనికి కారణం జలకాలుష్యమా,వాయు కాలుష్యమా,లేక వేరే కారణం ఏదైనా ఉ ందా,అనేది గుర్తించాల్సిన భాధ్యత ప్రభుత్వంపై ఉంది



# క్యాన్సర్ కేసుల నమోదు నేపధ్యంలో బలభద్రపురం గ్రామంలో పర్యటించిన కలెక్టర్ పి.ప్రశాంతి



**- బలభద్రపురం లో ఇంటింటి సర్వే చేపట్టడం ద్వారా క్యాన్సర్ లక్షణాలు ఉన్నవారినీ గుర్తిస్తున్నాం**
**- ఏడుగురు స్పెషలిస్ట్ వైద్యులు, ఎనిమిది మంది డాక్టర్లు, 98 సిబ్బంది ఆద్వర్యంలో ఆరోగ్య సర్వే**
**- ఆరోగ్య పరిస్థితి పై సమగ్ర డేటా సేకరణ**
**- శని ఆదివారాల్లో ఇంటింటి సర్వే ద్వారా క్యాన్సర్ లక్షణాలు ఉన్నవారినీ గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుంది**

నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి మర్చి 22 తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్ర పురం గ్రామంలో శనివారం జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి పర్యటించి, క్షేత్ర స్థాయిలో తీసుకుంటున్న చర్యలపై విలేఖరులకు వివరించడం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, బలభద్రపురం గ్రామంలో 2492 గృహాలలో సుమారు 10 వేల మంది జనాభా ఉన్నట్లు క్యాన్సర్ కేసుల నమోదు నేపథ్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులను అప్రమత్తం చేసి, ఇంటింటి సర్వే చేపట్టడం జరుగుతోందని వెల్లడించారు. ఇందుకోసం 31 బృందాలను నియమించామని, ప్రతి ఇంటికి వెళ్ళి వారి ఆరోగ్య వివరాలు సేకరించడం జరుగుతోందని వెల్లడించారు. అందులో భాగంగానే గ్రామస్థులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసు కోవడం జరుగుతోందని పేర్కొన్నారు. వారి అభిప్రాయాలను కూడా పరిగణన లోనికి తీసుకోవడం,అందుకు అనుగుణంగా భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.హాఇప్పటి వరకూ సేకరించిన డేటా ఆధారంగా 23 మందికి క్యాన్సర్ లక్షణాలు ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు.వారిలో వివిధ రకాలకు చెందిన క్యాన్సర్ లక్షణాలు ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు.అంకలజిస్ట్ ల సూచనలు,సలహాలను అనుసరించి క్యాన్సర్ కేసుల గుర్తించి,తదుపరి వైద్య పరీక్షలను చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.హాదుర్భలమైన ప్రాంతాలను గుర్తించి క్యాన్సర్ ప్రభావం ఉండడానికి గల కారణాలను తెలుసుకోవడం జరుగుతుందని,ఇందుకు సమన్వయ శాఖల ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్యశాఖ ప్రోటోకాల్ ను అనుసరించి వైద్య పరీక్షలు చేస్తున్నట్లు కలక్టర్ ప్రశాంతి తెలియ చేశారు.వైద్య ఆరోగ్య అందించే నివేదికలు ఆధారంగా క్యాన్సర్ కేసుల నమోదు కావడానికిగల మూల కారణాలను తెలుసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.హా వాతావరణ కాలుష్యం,కుటుంబ నేపథ్యం,వయస్సురీత్యా, వ్యక్తిగత ఆరోగ్య స్థితి ఆధారంగా క్యాన్సర్ కేసుల నమోదు పై దృష్టి పెట్టడం జరుగుతుందని తెలిపారు.కాకినాడ రంగారాయ మెడికల్ కళాశాల నుంచి స్పెషలిస్ట్ వైద్యులు తీసుకుని రావడం జరిగిందనీ,అంకాలజిస్టు వారి సూచనలనుఅనుసరించి వైద్య పరీక్షలు చేస్తున్నట్లుతెలిపారు.జిజిహెచ్,ఆరోగ్య సేవా,ప్రవేటు ఆసుపత్రులలో క్యాన్సర్ కీ చెంది ఈ గ్రామానికీ చెందిన వారు తమ వైద్య సేవలు పొందుతున్న వివరాలను కూడా సేకరిస్తున్నట్లు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, కాకినాడ జిజిహెచ్ ఎస్పిఎం హెచ్ వో డి డా. పి సుజాత, 8 మంది వైద్యులు, 7 మంది స్పెషలిస్ట్ వైద్యులు, 31 టీమ్స్ సభ్యులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు అందజేసిన గుండెబోయిన మల్లేష్ యాదవ్





గూడూరు ప్రతినిధి మార్చి 22 నిజం చెబుతాం గూడూరు మండల కేంద్రంలోని మసీదులో శుక్రవారం రంజాన్ సందర్భంగా ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు బీజేపీ మాజీ మండల అధ్యక్షులు,మాజీ ఎంపీటీసీ, సొసైటీ డైరెక్టర్ గుండెబోయిన మల్లేష్ యాదవ్ తన సొంత ఖర్చులతో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు భోజనం ఏర్పాటు చేసి ముస్లిం,హిందూ భాయ్ భాయ్ అని అనిపించుకున్నారు.ఈ ఇఫ్తార్ విందుకు ముఖ్య అతిధిగా మాజీ జెడ్పిటిసీ మహమ్మద్ ఖాసీం హాజరైనారు.అనంతరం గూడూరు మండలంలోని ముస్లింలు సుమారుగా120 మంది ఇఫ్తార్ విందులో పాల్గొని,ప్రార్థనలు చేసి రంజాన్ నెల ఉపవాసాలతో ఉన్న ముస్లిం సోదరులకు హిందూ ముస్లిం తేడా లేకుండా ఇఫ్తార్ విందు భోజనం ఏర్పాటు చేసినందుకు ముస్లిం సోదరులందరు ముందుగానే గుండెబోయిన మల్లేష్ యాదవ్ కు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

# బిట్స్ విద్యార్థినికి ఉగాది పురస్కారం



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెప్తుతాం) మార్చి 22: భూపాలపల్లి పట్టణంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ లో యూ.కే.జీ చదువుతున్న బి. మహాన్విత కు కె.ఎస్.డి. చారిటబుల్ ట్రస్ట్ మరియు విశ్వవిఖ్యాత ఆర్ట్స్ %ఇ% కల్చరల్ అకాడమీ వారు హైదరాబాద్ లో త్యాగరాజ సభలో నిర్వహించిన జాతీయస్థాయి ఉగాది పురస్కారాలలో భాగంగా బి. మహాన్వితకు జాతీయస్థాయి గౌతమి స్వర్ణ నంది – 2025 పురస్కారం స్వీకరించిందని స్థానిక ప్రిన్సిపాల్ ఎన్. రాజేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. జాతీయ స్థాయిలో స్వర్ణనంది అవార్డు గెలుచుకున్న చిన్నారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇంకా మరెన్నో పురస్కారాలు స్వీకరించాలని, తల్లిదండ్రులకు మరియు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా తెలియజేశారు.అదేవిధంగా చిన్నారి తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, అంతరించిపోతున్న శాస్త్రీయ కళలను కాపాడుకోవడం మన బాధ్యత అని, దానిలో భాగంగా చిన్నారులు శాస్త్రీయ నృత్యాలు నేర్చుకోవడం సంతోషకరమైన విషయమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పిడిసిఎస్ఓ బాధితుల ఖాతాల్లో రూ. 20.75 లక్షలు జమ

**- భరోసా సెంటర్ ను సందర్శించి భరోసా సేవలను సమీక్షించిన జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్ కేకన్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 22,( నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్ రామ్ నాథ్ కేకన్, శనివారం భరోసా సెంటర్‌ను సందర్శించి, అందిస్తున్న సేవలను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ చొరవ తో 2022 నుంచి 2024 వరకు భరోసా కేంద్రం ద్వారా 56 మంది బాధితులకు ప్రభుత్వం తరపున రూ. 20,75,000 (ఇరవై లక్షల డెబ్బై ఐదు వేల రూపాయలు) బాధితుల బ్యాంకు ఖాతాల్లోకి జమ చేయడం జరిగింది. ఈ పరిహారం కేవలం మంజూరైన మొత్తం జిల్లా ఎస్పి ప్రత్యేక ఆసక్తితో సంబంధిత అధికారులతో చర్చించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం వాయిదా పడకుండా వెంటనే విడుదల చేయించబడింది.ఇట్టి విషయం పై కృషి చేసిన డిఎస్పీ తిరుపతి రావు, రూరల్ సీఐ సరవయ్య గార్లను ప్రత్యేకంగా అభినందించారు.పరిహార పంపిణీ వివరాలు:ఎఫ్ ఐ ఆర్ దశలో: 50 మంది బాధితులకు రూ. 12,50,000చార్జిషీట్ దశలో: 23 మంది బాధితులకు రూ. 5,75,000తీర్పు (జడ్జిమెంట్) దశలో: 5 మంది బాధితులకు రూ. 2,50,000ఎస్పి గారి సూచనలు, సమీక్ష:1.బాధితుల ఖాతాల్లోకి పరిహారం వేగంగా జమ చేయడానికి భరోసా యంత్రాంగం మరింత సమర్థంగా పని చేయాలని సూచించారు.2,బాధితులకు మానసిక, లీగల్ కౌన్సెలింగ్‌ను మరింత బలోపేతం చేసి, వారికి తగిన సహాయం అందించాలి3 భరోసా కేంద్రం సేవల గురించి మరింత అవగాహన కల్పించేందుకు స్కూల్స్, కాలేజీల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు4. మహిళలు, చిన్నారులు వేధింపుల నుంచి రక్షణ పొందేలా పోలీస్, భరోసా సిబ్బంది సమన్వయంతో పని చేయాలి అని అన్నారు.భరోసా కేంద్రం సేవలపై ఎస్‌పి ప్రశంసలు జిల్లా ఎస్పి భరోసా కేంద్రం బాధితుల కోసం తీసుకుంటున్న చర్యలను అభినందించారు. బాధితులకు ఎప్పటికప్పుడు సహాయంగా ఉండాలని, వారి పట్ల సానుభూతితో వ్యవహరించాలని సూచించారు.ఈ సందర్భంగా, భరోసా కేంద్రం ద్వారా పరిహారం పొందిన బాధితులు, ప్రభుత్వం అందిస్తున్న సహాయం గురించి హర్షం వ్యక్తం చేశారు.భరోసా కేంద్రం మహిళలు, చిన్నారుల రక్షణలో కీలక పాత్ర పోషిస్తుందని,



అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన సహాయం పొందేందుకు ప్రజలు దీనిని వినియోగించుకోవాలని ఎస్పి సూచించారు.ఈ కార్యక్రమంలో భరోసా టీం వారు జ్యోష్న, జయశ్రీ, పార్వతి,రేణుక, మౌనిక, ఎస్ బి సి ఐ చంద్రమౌళి , రూరల్ సిఐ సర్వయ్య , రూరల్ ఎస్సై దీపికా , షీ టీం ఎస్సై సునంద, సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# మంచినీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత




తొర్రూరు మార్చ్ 22(నిజం చెప్తుతాం) నీటిని సంరక్షించే బాధ్యత అందరిపై ఉందని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి. రాములు అన్నారు. నెహ్రూ యువ కేంద్రం, ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా శనివారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నీరు సకల జీవులకు జీవనాధారమని అన్నారు. ప్రస్తుతం బెంగుళూరులో నీటి కొరత ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. నీటిని పొదుపుగా వాడుకోవాలని, ప్రతి నీటిబొట్టును జాగ్రత్తగా ఉపయోగించుకోవాలని సూచించారు.భూమండలం మొత్తం 80 శాతం నీటితో నిండి ఉంది కానీ దానిలో అతికొద్ది శాతం మాత్రమే తాగేందుకు అనువైనదన్నారు. చెరువులను పూడ్చి అపార్ట్మెంట్లు కడుతున్నామని , వర్షపు నీరు భూమిలోకి ఇంకేందుకు వీలులేకుండా, రోడ్లు, బిల్డింగులతో భూమిని కప్పేస్తున్నామన్నారు. వీటన్నిటి ఫలితంగా, ఎంతోమంది ప్రజలు తీవ్ర నీటి ఇబ్బందులను ఎదురుకుంటున్నారన్నారునేటి సంరక్షణపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కెమిస్ట్రీ అధ్యాపకులు శాంతి కుమార్, నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ లూనావత్ అఖిల్ నాయక్, అధ్యాపకులు సుజాత, రవీందర్ రెడ్డి , సునీల్, శ్రీనివాస్, వాల్యా నాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా భూగర్భ జలాలపై అవగాహన సదస్సు,

**- ముఖ్యఅతిథిగా వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికా రి. నరసింహా స్వామి.**





మహబూబాబాద్ జిల్లా ప్రతి నిధి, మార్చ్ 22,( నిజం న్యూస్)భూగర్భజల శాఖ ఆధ్వర్యంలో శనివారం కురవి మండల కేంద్రం లోని రైతు వేదికలో శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి హాజరై మాట్లాడుతూ, నీటి వృధాను అరికట్టాలని, ఇంకుడు గుంతల నిర్మాణం విరివిగా చేపట్టాలని, తద్వారా భూగర్భ జలాల సంరక్షణకు వీలవుతుందని తెలిపారు. భవిష్యత్ తరాల కోసం భూగర్భ జలాల సంరక్షణ పై దృష్టి సారించాలని తెలిపారు. జిల్లా భూగర్భజలశాఖ అధికారి వేముల సురేష్ మాట్లాడుతూ, జిల్లాలో ఎక్కువగా వ్యవసాయ రంగం భూగర్భ జలాలపై ఆధారపడి ఉందని, ఈ పరిస్థితుల్లో భూగర్భ జలాలు పెంపొందించేందుకు రైతులు పొలాల్లో వర్షపు నీరును ఒడిసి పట్టడానికి, నీటి కుంటల నిర్మాణాలను చేపట్టాలన్నారు. జిల్లాలో ప్రధానంగా భూగర్భజలాల అదనపు వినియోగం వృధాను నియంత్రించడానికి, ఆరుతడి పంటలను ఎంచుకొని బిందు సేద్యం పద్ధతులను పాటించాలని తెలిపారు. బోర్ వెల్ పాయింట్ కోసం రైతులు కొబ్బరికాయ పద్ధతులుఅనుసరించకూడదని, రైతులు భూగర్భ జల శాఖను సంప్రదిస్తే బోర్ వెల్ పాయింట్ కోసం శాస్త్రీయంగా సర్వే చేసి ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. అవగాహన కార్యక్రమాలతో విద్యార్థుల ద్వారా వారి తల్లిదండ్రులకు, ఇతర రైతులకు, మహిళలకు భూగర్భజల సంరక్షణ పద్ధతులు, నీటి పొదుపు వివరాలను తెలియ చెప్పాలనేదే తమ ప్రధాన ఉద్దేశ్యమన్నారు.భూగర్భజలాల ప్రాముఖ్యత, సహజ్జ స్థిరమైన భూగర్భజల నిర్వహణ చర్యల గురించి విద్యార్థులకువివరించారు.అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, రైతులు, విద్యార్థులచే జిల్లా ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలు నిర్వహించి, వారికి బహుమతులను, అతిథుల ద్వారా అందచేయడం జరిగింది.జిల్లాలో భూగర్భ జలాలనుఉత్తమంగానిర్వహిస్తున్నటువంటి భూగర్భజలాల వినియోగ రుసుమును విధిగా చెల్లిస్తున్నటువంటి విద్యా హెర్బ్స్, కంపెనీకి పరిశ్రమల విభాగంలో మైనింగ్ విభాగం గాయత్రి గ్రెనైట్స్, వ్యవసాయ శాఖ విభాగంలో భూక్య రవికుమార్, హార్టికల్చర్ విభాగం భాస్కర్, సన్మానం చేశారు.మండల రెవెన్యూ అధికారి సునీల్ రెడ్డి, మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ వీరబాబు, సహాయ భూగర్భజల అధికారులు శ్రీనివాస్, స్నేహ, చేతన్, సహాయ వ్యవసాయ అధికారి మురళి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో గౌరవ డాక్టరేట్ ను అందుకున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు

**- ఒక్కరు మారినా చాలు ఫౌండేషన్ ఫౌండర్ - వాంకుడోతు గోపీనాథ్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 22,( నిజం న్యూస్) నేడు భారత దేశ రాజధాని ఢిల్లీలో హర్యానా రాష్ట్రంలో ఉన్న మ్యాజిక్ అండ్ ఆర్ట్ యూనివర్సిటీ, మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డు వారు వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన వారిని గుర్తించి నేడు మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఒక్కరు మారినా చాలు ఫౌండేషన్ ఫౌండర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత వాంకుడోత్ గోపీనాథ్ కు సామాజిక సేవా విద్యారంగంలో గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేయడం జరిగింది.ప్రభుత్వ ఉపాధ్యాయునిగా ఉంటూ తన వృత్తిని కొనసాగిస్తూ ఒక్కరు మారిన చాలు ఫౌండేషన్ ఏర్పాటు చేసుకొని తన బాధ్యతగా తన వంతు సామాజిక సేవ చేస్తున్న వాంకుడోత్ గోపీనాథ్ ను గుర్తించి హర్యానా రాష్ట్రానికి చెందినటువంటి మ్యాజిక్ అండ్ ఆర్ట్ ఆర్ట్ యూనివర్సిటీ వారు నేడు భారత దేశ రాజధాని ఢిల్లీ కేంద్రంలో గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేశారు.అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ చైర్మన్, సుప్రీంకోర్టు అడ్వకేట్ డాక్టర్ రామ్ అవతార్ శర్మ చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఢిల్లీ నుండి వాంకుడోత్ గోపీనాథ్ మాట్లాడుతూ, నేను చేస్తున్న చిన్న చిన్న సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి ఎక్కడో మారుమూల ప్రాంతమైన ఏపూరు గ్రామంలో జన్మించిన నేను ఢిల్లీ స్థాయిలో అత్యున్నత గౌరవం దక్కిందని నేటి నుండి డాక్టర్ గోపీనాథ్ గా పిలువబడుతున్నందుకు ఆనందంగా ఉందని చెప్పారు. దీనిని స్ఫూర్తి తీసుకొని ముందు ముందు మరెన్నో సేవా కార్యక్రమాలు తోచిన రీతిలో చేస్తానని అన్నారు. అదేవిధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నట్టు సామాజిక స్పృహ లేని వ్యక్తి ఎంత విజ్ఞానవంతులైన అజ్ఞానితో సమానమని మాటలను ఆదర్శంగా తీసుకొని తన జీవితం కొనసాగుతుందని అన్నారు..నేను చేస్తున్న కార్యక్రమాలతో 100 మంది కాకుండా నావల్ల ఒక్కరి జీవితాల్లోనైనా మార్పు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నన్ను ప్రోత్సహిస్తున్నటువంటి నా స్నేహితులందరికీ ముఖ్యంగా పత్రిక విలేకరులందరికీ






పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నాన్నారు..

# భగత్ సింగ్ ఆశయాలను సాధించాలి



**- ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పట్ల మధు**

**- ఎస్ఎఫ్ఐ తొర్రూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సెమినార్**

తొర్రూరు మార్చ్ 22 (నిజం చెప్తుతాం)భగత్ సింగ్ ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు ఉద్యమించాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పట్ల మధు అన్నారు ఈ సందర్భంగా శనివారం తొర్రూర్ మండల కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భగత్ సింగ్ జీవిత చరిత్రపై జరిగిన సెమినార్కు పట్ల మధు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర ఉద్యమంలో భగత్ సింగ్ పోరాటం మరువలేనిది అని అన్నారు భగత్ సింగ్ ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు యువత పెద్ద ఎత్తున పోరాడాలని అన్నారు కాబోయే రోజుల్లో భగత్ సింగ్ జీవిత చరిత్రను వక్రీకరించేందుకు మతోన్మాదులు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా నాయకులు గుండ్ల రాకేష్, జిల్లా నాయకుడు మండల అధ్యక్షులు ఆకాష్ మండల నాయకులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీల కొండలమ్మ దేవత జాతరకు రహదారి సౌకర్యం వెంటనే కల్పించండి.

గార్ల, మార్చి 22, నిజం న్యూస్:– గిరిజనులైన ఆదివాసి, బంజారా తదితర ప్రజలకు ఆరాధ్య దైవమైనకొండలమ్మ దేవత జాతరకు వెళ్లే రహదారి అనేక సంవత్సరాలు భక్తులు, మరియు ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రజలకు ఇబ్బందికరంగా ఉంటున్న బిటి రోడ్డు యుద్ధ ప్రాతిపదికన వెంటనే నిర్మించాలనిస్థానిక ఎమ్మెల్యే, ఎంపీ,కోరం కనకయ్య, బలరాం నాయక్ లు స్పందించాలని,సిపిఎం, అధ్వర్యంలో కంకర రోడ్డు పై ఆందోళన, రాస్తారోకో, మార్చి 22న చేయడం జరిగినది. కొండలమ్మ దేవాలయంలో ఉగాది జాతర సమీపిస్తున్న అనేకసార్లు ప్రజల విజ్ఞప్తి చేసిన ఇప్పటివరకు అట్టి రోడ్డు నిర్మాణం చేయకపోవడం వలన ప్రాంత ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంటనే బిటి రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలని సిపిఎం మండల నాయకులు వంగూరి వెంకటేశ్వర్లు, మల్లెల నాగమణి లు, డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య, బలరాం నాయక్, సంబంధిత అధికారులు స్పందించి జాతరకు వచ్చే భక్తులు, ప్రజలకు ఇబ్బందులు లేకుండా రోడ్డు నిర్మాణం పూర్తి చేసేలా కృషి చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల వారి ఆందోళన కార్యక్రమాలు, ఉధృతం చేస్తామని పాల్గొన్న నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమం లో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి



వంగూరి కొండయ్య,మాజీ ఎంపిటీసి వి పద్మ,సభ్యులు కె.బాల,వి.వీరభద్రం, గ్రామ పెద్దలు వెంకటరెడ్డి, బ్రహ్మ చారి,వీరేశం,సిపిఎం శ్రేణులు వి.సురేష్,ఆరోగ్యం,మంగమ్మ, యూస్నీ,నాగమణి,సరోజన,సాయి, సమీప ప్రాంతాలకు చెందిన ప్రజలు కూడా అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మంచినీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత




తొర్రూరు మార్చ్ 22(నిజం చెప్పుతాం) నీటిని సంరక్షించే బాధ్యత అందరిపై ఉందని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి. రాములు అన్నారు. నెహ్రూ యువ కేంద్రం, ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా శనివారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నీరు సకల జీవులకు జీవనాధారమని అన్నారు. ప్రసుత్తం బెంగుళూర్‌లో నీటి కొరత ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. నీటిని పొదుపుగా వాడుకోవాలని, ప్రతి నీటిబొట్టును జాగ్రత్తగా ఉపయోగించుకోవాలని సూచించారు. భూమండలం మొత్తం 80 శాతం నీటితో నిండి ఉంది కానీ దానిలో అతికొద్ది శాతం మాత్రమే తాగేందుకు అనువైనదన్నారు. చెరువులను పూడ్చి అపార్ట్మెంట్లు కడుతున్నామని , వర్షపు నీరు భూమిలోకి ఇంకెందుకు వీలులేకుండా, రోడ్లు, బిల్డింగులతో భూమిని కప్పేస్తున్నామన్నారు. వీటన్నిటి ఫలితంగా, ఎంతోమంది ప్రజలు తీవ్ర నీటి ఇబ్బందులను ఎదురుకుంటున్నారన్నారు. నేటి సంరక్షణపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కెమిస్ట్రీ అధ్యాపకులు శాంతి కుమార్, నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ లూనార్ అఖిల్ నాయక్, అధ్యాపకులు సుజాత, రవీందర్ రెడ్డి , సునీల్, శ్రీనివాస్, వాల్యా నాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.

# 25 న చలో హైదరాబాద్ కార్యక్రమానికి పర్మిషన్ కోరుతూ గూడూరు మండలం లో ఎంపీడీవో కి వినతి పత్రం

### - ఇచ్చిన జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండిమొయినొద్దీన్

గూడూరు ప్రతినిధి మార్చి 22 నిజం చెబుతాం గూడూరు మండలం లో తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ అనుబంధ సంఘం తరుపున గూడూరు మండల్ ఎంపీడీవో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా గూడూరు మండల ప్రధాన కార్యదర్శి ఎండి మొయినొద్దీన్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు ప్రతి ఒక్కరు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాం గ్రీన్ ఛానల్ ద్వారా మన శాలరీస్ రావాలంటే మరియు మన సమస్యలు పరిష్కారం కావాలంటే ప్రతి ఒక్క కార్మికుడు చలో హైదరాబాద్ కార్యక్రమం విజయవంతం చేయండి సోమవారం రోజు తమ తమ మండలాల్లో ఎంపీడీవో గారికి వినతిపత్రాలు ఇవ్వగలరు జిల్లా ప్రధాన కార్యదర్శి మొయినొద్దీన్ 97046109018096992652ఉపాధ్యక్షులు బత్తుల వెంకటయ్య 9963324201 కారోబార్ బాలకృష్ణ నాగిల్లి వెంకన్న సంతోష్ తదితరులు పాల్గొన్నారు


# నీటి సంరక్షణపై చిత్రలేఖనం



చందుర్తి మార్చి 22(నిజం న్యూస్): ఈరోజు చందుర్తి మండలం, నర్సింగాపూర్ ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ జల దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులందరిచే నీటి సంరక్షణపై చిత్రలేఖనం గీయించడం జరిగింది. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. జలంధర్ రెడ్డి నీటి ప్రాముఖ్యతను వివరించారు. జలమే జీవనాధారం. సమస్త జీవ కోటికి నీరే ఆధారం. కావున నీటి వృధాను అరికడుతూ జల సంరక్షణకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిత, సంపతి రమేష్ మరియు విద్యార్దులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పని చేస్తూ మృతి చెందిన వ్యక్తి

### - గుండెపోటుతో మృతి చెందాడని ధ్రువీకరించిన డాక్టర్స్



చందుర్తి మార్చి 22(నిజం న్యూస్):చందుర్తి మండలం లోని ఏన్గల్ గ్రామానికి చెందిన పసుల లచ్చయ్య అనే ఉపాధి హామీ కూలీ రోజులాగే లచయ్య ఉపాధి కూలీ పనికి వెళ్ళాడు. పని చేస్తుండగానే ఉదయం 9:30 గంటలకు అకస్మాత్తుగా కింద పడి అపస్మారక స్థితిలోకి వెళ్ళిపోయాడని అక్కడ పని చేసే కూలీలు తెలిపారు. వెంటనే అంబులెన్స్ ద్వారా వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. లచ్చయ్యను పరిశీలించిన వైద్యులు అప్పటికే లచ్చయ్య మరణించినట్లు హాస్పిటల్ డాక్టర్లు ధ్రువీకరించారు. మృతిచెందిన లచ్చయ్యకి భార్య కూతురు, కుమారుడు, వున్నారాని ఎంపీడీవో ప్రదీప్ కుమార్ తెలిపారు. మృతి చెందిన లచ్చయ్యకు ప్రభుత్వపరంగా ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు.

# ప్రజా ప్రభుత్వ పాలనలో కూడా అక్రమ ముందస్తు అరెస్టులు తగదు

### -అర్ధరాత్రి అక్రమ అరెస్టులు అప్రజా స్వామీకం..
### - ఇంటలిజెంట్ వైఫల్యమా పోలీసుల లోపమా??
### - ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు బందు మహేందర్

తొర్రూరు మార్చ్ 22 (నిజం చెప్పుతాం)అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఈరోజు అనగా 22 / 03/25. రోజు తెలంగాణ రాష్ట్రంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి నుండి ఎట్లాంటి కార్యక్రమం పిలుపులేకున్నా మహబూబాద్ జిల్లా తొర్రూరు మండలంలోని కేంద్రంలో... ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సభ్యులు సమితి సభ్యులు బంధు మహేందర్ ను తెల్లవారుజామున ఇళ్లల్లో చొరబడి అరెస్టు చేయడం అప్రజస్వామికం ఈ అరెస్టును ఏఐఎస్ఎఫ్ మహబూబాబాద్ జిల్లా సమితి తీవ్రంగా ఖండిస్తున్నదిఇలా ఇలాంటి పిలుపులు కార్యక్రమాలు లేనప్పుడు సమాచార లోపంతో అక్రమ అరెస్టులు చేయడం చాలా దుర్మార్గం దీనివల్ల వ్యక్తుల వ్యక్తిగత పనులు, సంఘ కార్యక్రమాలు, అడ్డుకున్నట్లే ఇది ముమ్మాటికీ మానవ హక్కుల ఉల్లంగనేనని భవిష్యత్తులో ఇలా జరగకుండా చూడాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 14 నెలలు గడుస్తున్నా విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల చేయకుండా ప్రభుత్వ విద్యారంగాన్ని భ్రష్టు పట్టించి ప్రైవేట్ ,కార్పొరేట్ శక్తులను పెంచి పోషించి ... ఇదేవిధంగా అరెస్టులపర్వం కొనసాగిస్తే గత ప్రభుత్వానికి ఏ గది పట్టిందో భవిష్యత్తులో మీకు అదే గతి పడుతుందని ... విద్యారంగ సమస్యల పరిష్కరించి విద్యాశాఖకు మంత్రిని కేటాయించాలని. అరెస్టు చేసిన నాయకులను బెషరతుగా విడుదల చేయాలని ఒక ప్రకటనలో



ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు బంధు మహేందర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

# భూపాలపల్లిలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) మార్చి 22: భూపాలపల్లి ఏరియా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఐ ఎన్ టి యు సి కేటీకే 6 ఇంక్లైన్ నందు ఫిట్ సెక్రెటరీ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో బీసీ, ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ల బిల్లు ను ఆమోదించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగిస్తుందన్నారు. ముఖ్యంగా జనాభా దామాషా ప్రకారం బీసీలకు రాజకీయంగా, ఆర్థికంగా జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించిన ప్రజా ప్రభుత్వం బీసీ కులగణన నిర్వహించి, బీసీ రిజర్వేషన్లను పెంచేలా అసెంబ్లీలో బిల్లు పెట్టి ఆమోదింపజేయడం ద్వారా యావత్ బీసీ సమాజానికి సీఎం రేవంత్ రెడ్డి మేలు చేకూర్చాలని అన్నారు. మరోవైపు ఎస్సీ వర్గీకరణ పోరాటాన్ని ఆ వర్గ ప్రజల ఆకాంక్షలను గౌరవించి ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదింపజేసి 30 ఏండ్ల కలను సాకారం చేశారని కొనియాడారు. ఒకే రోజు రెండు చారిత్రాత్మక బిల్లులను అసెంబ్లీ లో ప్రవేశ పెట్టడంతో పాటు ఉభయ సభలలో వాటిని ఆమోదించడం ద్వారా తెలంగాణ అసెంబ్లీ నిర్ణయాలు యావత్



భారతావనికే ఆదర్శంగా నిలుస్తాయనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదన్నారు. ప్రజల పక్షాన పనిచేస్తూ, ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ, అన్ని వర్గాలకు సమన్యాయం చేయడం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని మరోసారి రుజువైందన్నారు. ఈ రెండు బిల్లులు ఆమోదంతో భారత రాజకీయలపై సీఎం రేవంత్ రెడ్డి చెరగని ముద్ర వేశారన్నారు. ఈ రెండు బిల్లులు



ఆమోదంలో సహకరించిన ప్రతి ఒక్కరికి యావత్ తెలంగాణ ప్రజానీకం రుణపడి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ జోగ బుచ్చయ్య ,అజ్మీరా తిరుపతి నాయక్ ,వాన్కోత్ విక్రమ్,చిరంజీవి,రాములు, రవి, భరత్,రమేష్, సది యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి నిహీర కి ఉగాది పురస్కార విశ్వ విభూషణ్ అవార్డు

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) మార్చి 22: 2025 ఉగాది పురస్కర అవార్డుల్లో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేందానికి చెందిన చిన్నారి భోనగిరి నిహీర ప్రముఖ భరతనాట్యం రంగంలో హైదరబాదులోని కెఎండి చారిటబుల్ ట్రస్ట్ మరియు విశ్వవిఖ్యాత్ ఆర్ట్స్, ఆకాడమీ నిర్విహించిన భరతనాట్యం విభాగంలో ఉగాది పురస్కార ఆవార్డులో జాతీయస్థాయి విశ్వ(బాల) విభూషన్ అవార్డు బోనగరి నిహరకు అందజేసినారు .ఇదే కాకుండా గత సంవత్సర కాలం ప్రదర్శనలు ఇచ్చి మరెన్నో అవార్డులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, డాక్టరు జ్యోతర్మయి, దైవజ్ఞ వర్మ, మరెందరో సినీ ప్రముఖులు కళాకారులు చేతుల మీదుగా బోనగిరి నిహరికి విశ్వ(బాల)విభూషణ్ అవార్డు అందజేశారు. చిన్నారి తల్లి తండ్రులు బోనగిరి శ్రీకాంత్, రవళి చెల్లెలు నిహస్వి భవిష్యత్తులో మరెన్నో జాతీయ, అంతర్జాతీయ అవార్డులు గెలుచుకోవాలని కోరారు. ఈ చిన్నారికి భరతనాట్యన్ని అభ్యసించిన మాస్టర్ తూర్పాటి తిరుపతి అలియాస్ నాని మాస్టారుని అమ్మాయి తరుపున మరియు మా తరుపున ప్రత్యేకమైన కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలయజేశారు.



# ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

### - పట్టణ పాఠశాలలకు ధీటుగా విద్యాబోధన
### - లుసిడా చేతివ్రతలో ప్రభంజనం
### - ప్రొపెల్ డిజిటల్ తరగతుల బోధనలో జాతీయ మొదటి బహుమతి
### - విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రతి నిమిషం కృషి
### - ఉపాధ్యాయుల కృషి అభినందనీయం
### - పాఠశాల కరస్పాండెంట్ పత్తిపాక నాగరాజు

చందుర్తి మార్చి 22(నిజం న్యూస్):చందుర్తి మండల కేంద్రంలోని నవత ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు శనివారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలలో భాగంగా విద్యార్థుల ఆటపాటలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పత్తిపాక నాగరాజు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా దినదినాభివృద్ధి చెందుతూ విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించడంలో పురోగతిని సాధిస్తున్నామని అన్నారు. పట్టణ ప్రాంత పాఠశాలలకు దీటుగా విద్యను అందిస్తున్నామని,




అందుకు పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని అన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలనే సత్సంకల్పంతో ఈ విద్యా సంవత్సరం పాఠశాలలో డిజిటల్ తరగతుల బోధనలు ప్రారంభించగా మంచి ఫలితాలు వచ్చాయని అన్నారు. ఆడియో వీడియో విజువలైజేషన్లో తరగతుల నిర్వహణతో విద్యార్థుల సామర్థ్యాలు పెరిగాయని అన్నారు. ప్రొపెల్ డిజిటల్ తరగతుల బోధనలో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచి శిక్ష అవార్డు పొందామని తెలిపారు. అలాగే విద్యార్థి భవిష్యత్తుకు చక్కటి చేతి వ్రాత ఎంతో అవసరమని అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో లుసిడ చేతి వ్రాత తరగతులు నిర్వహించామని, చేతివ్రత



పోటీలలో నవత విద్యాలయం విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రభంజనం సృష్టించారని అన్నారు. నవత విద్యార్థుల ప్రతిభతో అక్షర చేతివ్రాత ఫౌండేషన్ అధ్యక్షులు మీరజ్ అహ్మద్ ఆశ్చర్యపోయారన్నారు. రాష్ట్రస్థాయి సూపర్ 10 లో మూడు బహుమతులు, స్టేట్ 50లో 12 బహుమతులతో పాటు వివిధ కేటగిరీలో మొత్తం 90 అవార్డులు సాధించి రాష్ట్రంలోనే మరే ఇతర పాఠశాల సాధించని ఘనత సాధించామని తెలిపారు. విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చడంలో తల్లిదండ్రులు ఎల్లవేళలా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం పక్షాన ఆదుకుంటాం...

### - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి

చందుర్తి మార్చి 22(నిజం న్యూస్):చందుర్తి మండలంలోని పలు గ్రామాలలో నిన్నటి రోజున కురిసినటువంటి అకాల వర్షం వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం పక్షాన ఆదుకుంటామని పార్టీ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి అన్నారు. ఈ సందర్భంగా పంట పొలాలను మండల నాయకులతో కలిసి పరిశీలించిన రామస్వామి మాట్లాడుతూ. .. మండలంలోని సనుగుల గ్రామంతో పాటు దేవుని తండా,జలపతి తండా ప్రాంతంలో రాళ్ల వర్షం కురిసి వరి పంట దెబ్బతినడం జరిగిందన్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టం జరిగి రైతులు నష్టపోవడం బాధాకరం అన్నారు. ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మండలంలోని అన్ని గ్రామాల లో పంట పొలాలను పరిశీలించి నష్టపరిహారాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదించాలని అధికారులను ఎమ్మెల్యే శ్రీనివాస్ ఆదేశించడం జరిగిందన్నారు. అధికారులతో కలిసి సందర్శించి నష్టాన్ని అంచనా వేయాలని కోరడం జరిగిందనీ అన్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రైతులకు నష్టపరిహారాన్ని అందించడం కోసం కృషి చేస్తామని, రైతులు ఎవరు కూడా అధైర్య పడవద్దు అని అన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, నాయకులు ముస్కు ముకుంద రెడ్డి, గొట్టె ప్రభాకర్, ఏఎంసీ డైరెక్టర్లు ఇందూరి మధు, ఈసరి శ్రీనివాస్, అమర బండ సాయి, కరీం, లచ్చి రెడ్డి, కృష్ణ, కిసాన్ సెల్ అధ్యక్షులు బాణాల రవీందర్ రెడ్డి, నేతి కుంట జలపతి,



ఈగోళం శ్రీనివాస్, సురేందర్, జవ్వాజి నాగరాజు, బొడిగే అనిల్, పృథ్వి, రాదారపు రాజు, బీరయ్య, అధికారులు, రైతులు ఉన్నారు.

# కులగణన తీర్మానం చరిత్రాత్మకం...

### - మండ్ల దేవన్ననాయుడు వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 22 (నిజం చెపుతాం)వాల్మీకులను ఎస్టి జాబితాలో పునరుద్ధరించాలని కేంద్రంపై ఒత్తిడి తేవాలి.రాష్ట్రంలో కొత్తగా సమీకృత గురుకులాలకు మహర్షి వాల్మీకి పేరు పెట్టాలి. హైదరాబాద్ ట్యాంక్ బండి పై వాల్మీకి విగ్రహం పెట్టాలి.రాష్ట్రంలో బీసీ కులాల గణన చేపట్టాలని అసెంబ్లీలో తీర్మానాన్ని ఆమోదించడం చరిత్రాత్మక ఘట్టం అని వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా బీసీ వర్గాలకు సరైన న్యాయం జరగడం లేదని, ఇందుకు బీసీ కులగణన . బీసీలు సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ రంగాల్లో వెనకబడ్డారని, గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయం దిశగా పనిచేస్తుందని అన్నారు అలాగే బిసి కులగణన ఆధారంగా వాల్మీకి బోయలను ఎస్టిజాబితాలో పునరుద్ధరించాలని తెలంగాణ రాష్ట్రంలో వాల్మీకిల జనాభా ఐదు లక్షల 50 వేల జనాభా గలదు వీరిలో నూటికి విద్యావంతులు 2% శాతం ఉద్యోగులు 1% శాతం మిగతా నోటికి 97% బోయలు సామాజికంగా కర్షకులుగా బతుకుతున్నారు భారత రాజ్యాంగం చట్టం 1951 జీ. ఓ. ఎం.1527/1951 ప్రకారం వాల్మీకి బోధిలను హిస్టరీగా గుర్తించింది 1968 వరకు బోయలు ఎస్టీలుగానే ఉన్నాము ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలంగాణలోని ఏజెన్సీ ప్రాంతాల్లో మినహా భారతదేశంలోని 94% రాష్ట్రాలలో వాల్మీకి బోయలను ఎస్సీ లేదా ఎస్టీ జాబితాలో ఉన్నారు ఆంధ్రప్రదేశ్ తెలంగాణలో బీసీ జాబితాలో ఉన్నారన్నారు అన్ని రంగాలలో వెనుకబడిన వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చి వారి అభివృద్ధికి ప్రోత్సాహం అందించాలని కోరారు గత బీ ఆర్ఎస్ ప్రభుత్వం తూతూ మంత్రంగా అసెంబ్లీలో తీర్మానం చేసి ఒకసారి మైనార్టీ బిల్లు వాల్మీకుల బిల్లు కలిపి మరోసారి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఉన్న మాలి వర్గానికి కూడా ఎస్టి జాబితాలో కలపాలని మరోసారి కేంద్రానికి పంపింది బీ ఆర్ఎస్ బిజెపి మధ్యలో వాల్మీకులు బలైపోయారు ఆవేదనపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వాల్మీకులపై తన అభిమానం చాటుతూ వనపర్తి పట్టణంలో



వివేకానంద చౌరస్తాలో వాల్మీకి విగ్రహ ఆవిష్కరణ చేసి గుడి నిర్మాణానికి శ్రీకారం చుట్టి వాల్మీకి బోయ సామాజిక వర్గానికి అండగా నిలిచాడని మండ్ల దేవన్న నాయుడు ఎమ్మెల్యేగా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే వాల్మీకి బోయలపై దయవుంచి సీఎం రేవంత్ రెడ్డి కేంద్రంపై ఒత్తిడి పెంచి ఎస్టీ జాబితాలో పునరుద్ధరించాలని దేవన్న నాయుడు ప్రభుత్వాన్ని కోరారు

## బి ఎన్ ఆర్ కె ఎస్ జెండా ఆవిష్కరణ సభ...




### - శ్రమశక్తి అవార్డు గ్రహీత కామల్ల అయిలన్న
### - భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం గిరి ప్రసాద్ నగర్ కమిటీ

హైదరాబాద్ మార్చి 22 (నిజం చెపుతాం)నేడు జరగబోయే బి.ఎన్.ఆర్.కె.ఎస్ జెండా ఆవిష్కరణ సభకు పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు, నాయకులు, హాజరై జెండా ఆవిష్కరణ సభను విజయవంతం చేయగలరని కోరడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఏదుల గ్రామము, ఏదుల మండలం, వనపర్తి జిల్లా సూర వెంకటయ్య బీసీ కులాల ఐక్యవేదిక, జిల్లా కన్వీనర్ మేడ్చల్ మల్కాజ్ గిరి,చెంశెట్టి వెంకటయ్య, బక్కల రవితేజ, సూర శ్రీనివాస్, కన్నెగంటి రామాచారి, పొలాల రవీంద్రాచారి, యాదగిరి, ఓబులేష్, శ్రీనివాస్, మిన్నారావు, తదితరులు పాల్గొన్నారు

## ఐటీ టవర్ నిర్మాణం కోసం స్థలాని సర్వే చేసి నివేదిక సమర్పించాలి

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 22 (నిజం చెపుతాం)శనివారం జిల్లా కేంద్రంలోని నాగవరం శివారులో ఐటీ టవర్ నిర్మాణం కోసం ఇదువరకు ప్రతిపాదించిన స్థలాన్ని జిల్లా కలెక్టర్, టీజీఐఐసీ జోనల్ మేనేజర్ శ్రవణ్ కుమార్ తో కలిసి సందర్శించారు. సంబంధిత స్థలం ఐటీ టవర్ నిర్మాణానికి అన్ని విధాలుగా అనువైనదేనా కాదా అనే విషయంపై పరిశీలించారు.కలెక్టర్ మాట్లాడుతూ ఐటీ టవర్ నిర్మాణం కోసం ప్రతిపాదిత స్థలానికి సంబంధించి మరోసారి సర్వే చేసి నివేదిక సమర్పించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.తహసిల్దార్ రమేష్ రెడ్డి, సర్వే అధికారులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## మార్కెట్ చైర్మన్ కలిసిన ఆర్యవైశ్య జిల్లా చైర్మన్ వెంకటేశ్వరరావు




తుంగతుర్తి మార్చ్ 22 నిజం చెపుతాం వైట్ హౌస్ లో మాజీమంత్రి వర్యులు, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ని, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి .సర్వోత్తమ్ రెడ్డి ని, మర్యాద పూర్వకంగా కలిసి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరెని శ్రీనివాస్, డీసీసీ కార్యదర్శి రుద్రంగి రవి, పబ్లిక్ క్లబ్ ఈసీ సభ్యులు రాచకొండ శ్రీనివాస్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి అశోక్ మరియు జిల్లా ఉపాధ్యక్షులు కండిబండ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసంలో ఆర్యవైశ్యులకు అవకాశం కల్పించాలి

### - ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస



తుంగతుర్తి మార్చ్ 22 నిజం చెపుతాంతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో నిరుద్యోగులైన ఆర్యవైశ్యులకు అవకాశం కల్పించాలని ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన నిరుద్యోగ పేద ఆర్యవైశ్యులను గుర్తించి పథకంలో అవకాశం కల్పించాలని కోరారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ కు 1000 కోట్లు మంజూరు చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్యవైశ్య సంఘ జిల్లా నాయకులు తాడికొండ సీతయ్య బండారు దయాకర్ ఈగ లక్ష్మయ్య పోలవరపు సంతోష్ తల్లాడ కేదారి ఈగ నాగన్న మా శెట్టి వెంకన్న గోపారపు సత్యనారాయణ ఓరుగంట అశోక్ తల్లాడ బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## అసంఘటిత కార్మికుల అక్రమ అరెస్టులకు నిరసనగా రాస్తారోకో



నెరేడుచెర్ల మార్చి 22 నిజం చెపుతాం న్యూస్: సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల ప్రధాన కూడలిలో శనివారం భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు అనుబంధం) ఆధ్వర్యంలో అసంఘటిత నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తూ నిరసనగా రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ నీలా రామ్మూర్తి,భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి షేక్ సత్తార్ లు మాట్లాడుతూ...అసంఘటిత కార్మికులు భవన నిర్మాణం, హమాలీ,ట్రాన్స్ పోర్ట్,బీడీ తదితర రంగాల కార్మికులకు సామాజిక భద్రత చట్టం,వెల్ఫేర్ బోర్డు సంక్షేమ పథకాల అమలు,కార్మికుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన చలో హైదరాబాద్ ఇందిరా పార్క్ లో జరిగే మహా ధర్నాకు బయలుదేరిన కార్మికులను అక్రమంగా అరెస్టు చేసిన సిఐటియు తీవ్రంగా ఖండిస్తూ నిరసన వ్యక్తం చేస్తున్నామన్నారు.వెల్ఫేర్ బోర్డులోని నిధులను కార్మికులకే ఖర్చు చేయాలని,పెండింగ్ లో ఉన్న క్లైములకు నిధులు వెంటనే విడుదల చేయాలన్నారు.ఎన్ని అక్రమ అరెస్టులు చేసిన కార్మికుల సమస్యలు పరిష్కరించేంతవరకు ఉద్యమాలు ఆగమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కార్మికుల కష్టాలను గుర్తించి వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల భవన నిర్మాణ సంఘం కోశాధికారి గుంజ రవీందర్, సైదా,సత్యం రామారావు,నరేష్, కొండలు,శివ,శ్రీను, నరసింహ, తదితర భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## తక్షణమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

### - బిజెపి పట్టణ అధ్యక్షుడు కొనతం నాగిరెడ్డి.



నెరేడుచెర్ల మార్చి 22 నిజం చెపుతాం న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని నేరేడుచర్ల బీజేపీ పట్టణ అధ్యక్షులు కొనతం నాగిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారుమాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు పూర్తవుతున్నా ఇంకా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడం ఏంటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.అలాగే రాష్ట్రంలో ఇప్పటికీ మంత్రివర్గ విస్తరణ చేయకపోవడం ఏంటని ప్రశ్నించారు. రాష్ట్రంలో రేషన్ కార్డులు ఇస్తామని,ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని,మహిళలకు 2500 ఇస్తామని,తులం బంగారం ఇస్తామని అమలు చెయ్యలేని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెప్తారని,తప్పుడు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని త్వరలోనే ప్రజలు అధికారంలో లేకుండా చేస్తారన్నారు.రానున్న రోజుల్లో తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం...




హుజూర్ నగర్ మార్చి 22 నిజం చెపుతాం న్యూస్ అసంఘటిత కార్మికుల ఇందిరా పార్క్ మహాధర్నా చేపట్టిన కార్మికుల అక్రమ అరెస్టులతో కార్మికులలో వ్యతిరేకతను రాష్ట్ర ప్రభుత్వం మూటగట్టుకున్నదని సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను అన్నారు. స్థానిక పొట్టి శ్రీరాములు సెంటర్ లో శనివారం తెలంగాణ శిల్పకళా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధ సంఘం) ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అసంఘటిత కార్మికులు భవన నిర్మాణ,హమాలీ, ప్రైవేట్ ట్రాన్స్ పోర్ట్,బీడీ కార్మికులకు సామాజిక భద్రత చట్టం,వెల్ఫేర్ బోర్డు సంక్షేమ పథకాల అమలు, కార్మికుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన చలో హైదరాబాద్ ఇందిరా పార్క్ లో జరిగే మహా ధర్నాకు బయలుదేరిన కార్మికులను అక్రమంగా అరెస్టు చేసిన నేపథ్యంలో తీవ్రంగా ఖండిస్తూ నిరసన వ్యక్తం చేస్తున్నామన్నారు. వెల్ఫేర్ బోర్డు స్కీములను పెంచాలని,వెల్ఫేర్ బోర్డు నిధులను కార్మికుల సంక్షేమానికే ఖర్చు చేయాలని,పెండింగ్ లో ఉన్న క్లైములకు నిధులు వెంటనే విడుదల చేయాలన్నారు. కార్మిక అడ్డాలో మరుగుదొడ్లు మంచినీటి సౌకర్యం కల్పించాలని, 55 సంవత్సరాలు దాటిన ప్రతి కార్మికులకు 5000 రూపాయలు పెన్షన్ సౌకర్యం కల్పించాలని,ఎన్ని అక్రమ అరెస్టులు చేసిన కార్మికుల సమస్యలు పరిష్కరించేంతవరకు ఉద్యమాలు ఆగమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కార్మికుల కష్టాలను గుర్తించి వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ సంఘం జిల్లా నాయకులు చల్లా జయకృష్ణ ములకలపల్లి పద్మ మండల కార్యదర్శి షేక్ ముస్తఫా కంచుపాటి రాంబాబు నకిరికంటి అంజయ్య బుద్ధి నరసింహారావు కస్తాల శాంతయ్య కూరాకుల వీర నాగేశ్వరరావు నరేష్ గోపి సైదులు వెంకటేశ్వర్లు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎక్స్ ఎల్ ఎక్స్ అర్హత పరీక్ష ఫలితాలలో ఉత్తీర్ణత పొందిన కె.సంధ్య



హుజూర్ నగర్ మార్చి22 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ పట్టణానికి చెందిన న్యాయవాది జుట్టు కొండ సంధ్య ఆల్ ఇండియా బార్ అసోసియేషన్ ఎక్స్ ఎల్ఎక్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన అర్హత పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించారు. హైదరాబాదులో రెండు నెలల క్రితం పరీక్ష నిర్వహించగా శుక్రవారం ఫలితాలు ప్రకటించారు. ఈ పరీక్ష ఫలితాల్లో అర్హత సాధించడంతో భారతదేశంలోని ఏ కోర్టులోనైనా న్యాయవాదిగా వాదించే అవకాశం. మొదటిసారి అర్హత సాధించడంతో తోటి న్యాయవాదులు సంధ్యను అభినందించారు. జాతీయస్థాయిలో వివిధ కోర్టులో న్యాయవాదిగా రాణించేందుకు ఈ పరీక్ష రాసినట్లు సంధ్య తెలిపారు. కష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చు నేటి పోటీ ప్రపంచంలో అభివృద్ధి లోకి రావాలంటే విద్య చాలా అవసరం అని విద్యతోటే గౌరవం అన్ని లభిస్తాయని అన్నారు జుట్టు కొండ సంధ్య మాస్టర్ ఆఫ్ బిజినెస్ అప్లికేషన్స్ కూడా పూర్తి చేసి న్యాయవాద వృత్తి మీద ఉన్న మక్కువతో న్యాయవాద విద్యను పూర్తి చేసి న్యాయవాదిగా హుజూర్నగర్ కోర్టులో ప్రాక్టీస్ చేయడం ఎంతో ఆనందంగా ఉంది అని పేద ప్రజలకు సత్వరమైన న్యాయాన్ని అందించడానికి కృషి చేస్తా అని తెలియజేశారు అంతేకాక నేటియువత అంతా మంచి చదువులు చదివి చదువుతూనే ఏదైనా సాధించాలి అని తెలిపారు

## గోపాలపురంలో శ్రీ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు



హుజూర్ నగర్ మార్చి 22 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ మండలంలోని గోపాలపురం గ్రామంలో కొలువైన శ్రీ ఆంజనేయస్వామి వారి దేవాలయంలో శనివారం సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినారు శ్రీ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేకంగా స్వామివారికి మాన్యుసూక్తం మంత్రం తో అభిషేకం, సింధూరంతో అలంకరించి నాగవల్లీ దళాలతో సహస్త్రనామార్చన స్వామివారికి పులిహోర దద్దోజనం ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించారు తదుపరి ఆరగింపు అనంతరం నీరాజన మంత్రపుష్పం మరియు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు ఇట్టి కార్యక్రమంలో భక్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## సహృదయంతో విరాళము అందించిన మాతంగి సావిత్రమ్మ కుటుంబ సభ్యులు



కోదాడ రూరల్ తమ్మరబండపాలెం, మార్చి 22 ( నిజం చెపుతాం సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మున్సిపాలిటీ పరిధిలో గల తమ్మరబండ పాలెం గ్రామం రెండో వార్డు మరియు నాలుగు వార్డులో రెండు కాలనీల కు చెందిన ఎస్సీ మాదిగ గ్రామ పెద్దలు యువతి యువకులు ప్రతి ఒక్కరూ సహృదయంతో ఆలోచించి కాలనీల లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం మరియు బాబు జగజీవన్ రావ్ విగ్రహాలు ప్రతిష్ట చేయుటకు ఒక కమిటీగా ఏర్పడి ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లే దిశగా రెండు విగ్రహాల ప్రతిష్టాపకు శంకుస్థాపన చేయడం జరిగినదివారి జ్ఞాపకార్థంగా ఆయన సతిమణి మాతంగి సావిత్రమ్మ, వారి కుటుంబ సభ్యులు సుదీర్ఘ ఆలోచన చేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగస్వాములు కావాలని తమ వంతుగా శనివారం ఉదయం (22-03-2025)న వారి స్వగృహం నందు రు.10,000/- (పదివేల రూపాయలు) విగ్రహ ప్రతిష్ట కమిటీ చైర్మన్ వంగూరు గోపి, కమిటీ ట్రెజరరీ వంగూరు ఏసు పాదం మరియు కమిటీ సభ్యుల సమక్షంలో నగదు పూర్వకంగా అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట కమిటీ చైర్మన్ వంగూరు గోపి, కమిటీ సభ్యులు గుండె రాజేష్, వంగూరి ఏసు పాదం, మాతంగి కోటేశ్వరరావు, మాతంగి రమేష్, గొర్రె గిరి, పెద్ద పొంగు రాజారావు, మరియు కమిటీ సభ్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జోనల్ కమిషనర్ నీ కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్మార్చి 22 (నిజం చెబుతాం)ఈస్ట్ జోన్ కమిషనర్ హేమంత్ కేశవ్పాటిల్ నీ తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని పలు సమస్యలను జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకువస్తూ అవి పెండింగ్ లో ఉన్న సమస్యల వారి పరిష్కార కొరకు నిధులు శాంక్షన్ చేయాల్సిందిగా అలాగే వేసవిని దృష్టిలో ఉంచుకుని బాక్స్ డ్రైనేజీ పనులను కోరడం జరిగిందిసానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ వీలైనంత త్వరలో పైన చూపిన పనులన్నింటికీ నిధులు కేటాయించి పనులు పూర్తి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, మీర్ పేట హౌసింగ్ బోర్డు డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, చిలుక నగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రవీణ్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నేటి బిందువు మన ఆత్మ బంధువు కార్పొరేటర్ కక్కినేని చేతన హరీష్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చి 22 (నిజం చెబుతాం) శనివారం హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కినేని చేతన హరీష్ డివిజన్లోని వసంతవిహార్ కాలనీలో ఇంకుడు గుంతలను పరిశీలించారు ఇంకుడు గుంతలలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి ఇసుక ,కంకర ,వేసి వర్షపు నీరు, భూగర్భంలోకి వెళ్లేలా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కార్పొరేటర్ తెలిపారు,రానున్న రోజుల్లో వర్షపు నీరు భూమిలోకి సాఫీగా వెళ్లేందుకు ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని నీటి సంరక్షణ మన అందరి బాధ్యత అన్నారు ప్రతి నీటి బిందువు -మన ఆత్మబంధువు అని తెలిపారు ఈ కార్యక్రమంలో జలమండలి డిజిఎం రజినీకాంత్,ఏఈ శ్రీలత, బిజెపి నాయకుల సంజయ్ పటేల్, రంగ రవి, హేమంత్ పటేల్, తదితరులు పాల్గొన్నారు

# వరల్డ్ వాటర్ డే దినోత్సవములు పాల్గొన్నటువంటి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ టీం



తల్లాడ మార్చి 22 (నిజం చెప్తాం) ఈరోజు ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం మధిర పట్టణమందు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరల్డ్ వాటర్ డే అనగా ప్రపంచ నీటి నీటి దినోత్సవ ర్యాలీలో పాల్గొనండి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ప్రెసిడెంట్ అండ్ ఫౌండర్ డాక్టర్ బొడ్డపాటి దాసు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ తెల్లూరి చిన్న ఏసు అదే విధంగా ఈరోజు మధిర పట్టణంలో అంబేద్కర్ సెంటర్ నుండి వెలుగు ఆఫీస్ వరకు అంగనవాడి టీచర్ టిడిపి ఓ వెలుగు డిపార్ట్మెంట్ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ టీం వార్కి నీటి దినోత్సవ ర్యాలీని నిర్వహించడం జరిగినది అదేవిధంగా వెలుగు ఆఫీసులో 30 నిమిషాల పాటు మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగినది ఈ యొక్క మీటింగ్ కు ముఖ్య అతిథులుగా ఎంపీడీవో సిడిపిఓ డాక్టర్స్ సి హెచ్ ఓ కొండయ్య మరియు టీచర్ ఐకెపి వారిచే నీటి యొక్క విలువలు నీటి యొక్క ఉపయోగాలు ఎలా ఉన్నాయి అని చెప్పు అదేవిధంగా నీరు ఎలా వృధా చేస్తున్నారు అనే దానిపై చెప్పడం జరిగినది యొక్క మీటింగ్ కు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జిల్లా సభ్యులు పాల్గొనడం జరిగినది ఇట్లు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ

# "రోటరీ" ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లు ...!



భద్రాచలం మార్చి 22 నిజం చెబుతాం న్యూస్ ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఈసారి జరిగే శ్రీరామనవమి మహోత్సవానికి హాజరయ్యే భక్తుల కోసం రోటరీ క్లబ్ తరఫున మజ్జిగ ప్యాకెట్లు అందజేస్తున్నట్లు భద్రాచలం రోటరీ క్లబ్ నిర్వాహకులు తెలియజేశారు. భద్రాచలంలో శనివారం ఆర్డీవో అధ్యక్షతన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో రోటరీ క్లబ్ పూర్వ అధ్యక్షులు ప్రభాకర గుప్త, కమింగ్ ప్రెసిడెంట్ షేక్ అజీమ్ ప్రస్తుత క్లబ్ కోశాధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొని శ్రీరామనవమికి వచ్చే భక్తుల సౌకర్యార్థం తమ రోటరీ సంస్థ తరఫున 12000 చల్లని మజ్జిగ ప్యాకెట్లు అందజేసే తామే వంతు సేవ చేస్తామని ఆర్డీఓకు తెలిపారు. రోటరీ క్లబ్ తరఫున గత 15 సంవత్సరాల నుండి శ్రీరామనవమికి మజ్జిగ ప్యాకెట్లు మరియు ముక్కోటికి మిర్యాల పాలు పంపిణీ చేస్తున్నామని ఆర్డీఓ కి తెలియపరచడం జరిగింది.

# జనగామ జిల్లా ను సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా నామకరణము చేయాలి

## - సర్దార్ సర్వాయి పాపన్న సేన పంజాల శ్రవణ్ దీక్ష

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చి 22 (నిజం చెబుతాం) జనగామ జిల్లా పేరు సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా నామకరణము చేయాలని తెలంగాణ గౌడ సంఘాల సమన్వయ వేదిక నాయకులు అంబాల నారాయణ గౌడ్ వంగ సదానందం గౌడ్ పంజాల జైహింద్ గౌడ్ మాజీ కలెక్టర్ చిరంజీవులు ఎమ్మెల్సీ తీర్మార్ మల్లన్న పంజాల శ్రవణ్ గౌడ్ తో పాటు పలువురు నాయకులు విజ్ఞప్తి చేశారు. జనగామ కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించిన దీక్ష శిబిరంలో వారు పాల్గొని ప్రసంగించారు. అలాగే ఇతర బహుజన కులాలకు చెందిన నాయకులు పాల్గొని సంఘీభావం ప్రకటించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. హైదరాబాద్ తో పాటు నిర్మల్ అదిలాబాద్ కరీంనగర్ పెద్దపల్లి మంచిర్యాల సిద్దిపేట యాదాద్రి వరంగల్ హనుమకొండ సూర్యాపేట నల్లగొండ రంగారెడ్డి మెదక్ జిల్లాకు చెందిన గౌడ



సంఘ నాయకులు బహుజన నాయకులు చీపురు మలేష్ యాదవ్ చల్ల సుధీర్ రెడ్డి తదితరులు పాల్గొని తమ సంఘీభావం తెలిపారు. 120 మంది నాయకులు దీక్షలో పాల్గొన్నారు. కాగా సుమారు వేలకు పైగా గౌడ కులస్తులు గీతా కార్మికులు పాల్గొని ఈ కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న జీవిత చరిత్ర గురించి పోరాటాలు పటిమ గురించి అనేకమంది ప్రసంగించారు. కళాకారులు తమ పాటల ద్వారా అల్లరించారు. సర్దార్ పాపన్న చరిత్రని సినిమా ద్వారా విగ్రహాల ద్వారా వెలుగులోకి తీసుకొచ్చి దాదాపు 25 సంవత్సరాల నుండి నిరంతరం పాపన్న చరిత్ర గురించి తపన పడుతున్న పంజాల జైహింద్ గౌడ్ వారి కుటుంబము కృషి అమోఘం. సర్దార్ సర్వాయి పాపన్న సేన రాష్ట్ర అధ్యక్షుడు పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్ అంబాల రఘునాథ్ గౌడ్ మదన్ మోహన్ ముద్దగొని రామ్మోహన్ రాజకుమారి ఉడుతల బాలకృష్ణ గజ్జల సత్యరాజ్ గౌడ్ బూత్కూరు సాయి నవీన్ శ్రీకాంత్ గౌడ్ హరి శంకర్ గౌడ్ ఏడుకొండలు గౌడ్ బత్తిని లత తదితరులు పాల్గొన్నారు

# కాలబైరవ షాడోష (16)వ మహా హావాన మహోత్సవం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్మార్చ్ 22 (నిజం చెబుతాం)ఉప్పల్ బగాయతులోని కాళీ సమేత కాలభైరవ మందిరం ,,"వాగర్థావివ సంపృక్తౌ వాగర్థ ప్రతిపత్తయే । జగతః పితరౌ వందే పార్వతీపరమేశ్వరౌ22వ తారీకు అష్టమి 23వ తారీకు నవమి 24 వ తారీకు దశమి 25వ తారీకు ఏకాదశి తో కూడినటువంటి శ్రీ కాళీ సమేత కాలభైరవ స్వామి మందిరంలో కోట బాలకృష్ణ ఉషారాణి దంపతుల ఆధ్వర్యంలో విశేష పూజ జరుగుతున్నాయి, 22 న శనివారం ఉదయం సుమారు 11:00 గంటలకు బియ్యంతో అభిషేకము హారతి చంద్రుని కలలు 16 సోడసి యోగిని మాతలకు (16) మందికి పూజ 12:00 గంటలకు యోగినీ సమేత కాలభైరవ మంత్ర హవనము 1-00 గంటలకు మహా నివేదన తర్వాత అన్న ప్రసాదం వితరణ కార్యక్రమాలు జరిగాయి, అశేష భక్తజనం శ్రీ కాళీ సమేత కాలభైరవ స్వామివారి వారి పూజలో పాల్గొని కాళీ సమేత భైరవ కృపను పొందారు, అనంతరము ఆలయ అర్చకులు కన్నయ్య పంతులు రామకృష్ణ పంతులు భక్తులకు



అక్షరాలు చేసి తీర్థ ప్రసాదాలను తో పాటు దీవెనలను అందించారు, ఈ కార్యక్రమంలో కాలభైరవ దేవస్థానము కమిటీ సభ్యులు కంచ మీది శివ్వయ్య కమ్మ లక్ష్మణ్, శామీర్పేట



వినోద్ రెడ్డి, ఈగ సంతోష్, రెడ్డిగారి సంజీవరెడ్డి, ఏలూరి నరసింహారెడ్డి కటికం రాజశేఖర్, కాలభైరవుని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు,

# మణుగూరు ఏరియాను సందర్శించిన డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు

## - స్వాగతం పలికిన జిఎం దుర్గం రామచందర్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణబీ మార్చి 22 (నిజం చెప్తాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సింగరేణి సంస్థ డైరెక్టర్ (పి%ఎ%పి) మరియు (పిపి అండ్ డబ్ల్యు) కొప్పుల వెంకటేశ్వర్లు తమ అధికార పర్యటన లో భాగంగా మణుగూరు ఏరియా పర్యటనకు విచ్చేసారు. జనరల్ మేనేజర్ కార్యాలయంలో జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి రక్షణతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా చేయాలని 2024-25 సంవత్సరపు వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యమైన 72 మిలియన్ టన్నుల ఉత్పత్తికి కృషి చేయాలని, అలాగే వేసవికాలంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నూతనంగా డైరెక్టర్ (పి%ఎ%పి) పదవి బాధ్యతలు స్వీకరించిన ఆయన మొదటిసారిగా మణుగూరు ఏరియాలో విచ్చేయగా... మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ ఘన స్వాగతం పలికారు. వివిధ విభాగాధిపతులతో కలిసి శాలువాతో సన్మానించారు.అనంతరం డైరెక్టర్ (పి%ఎ%పి) మరియు ( పిపి అండ్ డబ్ల్యు) కొప్పుల వెంకటేశ్వర్లు జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ తో కలిసి ఓసి-2 గనిని వ్యూ పాయింట్ ద్వారా సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మణుగూరు ఏరియా నుండి ఏటా పెరుగుతున్న బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించటానికి శ్రామిక శక్తితో పాటు యాంత్రిక శక్తి కూడా ఎంతో అవసరం కాబట్టి ఏరియా నుండి అధికోత్పత్తి కి అవసరమైన అన్నీ రకాల



వనరులను యాజమాన్యం వెనువెంటనే ఆమోదం తెలుపుతూ ఉంది. కావున, సింగరేణి మొత్తంలో అధికోత్పత్తి సాధనలో అగ్ర భాగాన నిలిచిన మణుగూరు ఏరియా 2024-25 సంవత్సరపు ఏరియా నిర్దేశిత వార్షిక లక్ష్యమైన 126.5 లక్షల టన్నుల టార్గెట్ ను చేరుకొనుటకు అధికారులు, కార్మికులు, సూపర్ వైజర్లు సమిష్టి కృషితో అధికోత్పత్తికి పాటు పడాలి అన్నారు. అలాగే 2024-25 ఆర్థిక సంవత్సరములో తేదీ 22.03.2025 నాటికే 100 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించడం ఎంతో అభినందనీయం. సమిష్టి కృషితో ఈ ఘనతకు కారకులైన పికెఓసి-2 ఉద్యోగులకు, సూపర్ వైజర్లకు, అధికారులకు మరియు యూనియన్ల ప్రతినిధులకు డైరెక్టర్ (పి%ఎ%పి) మరియు ( పి ఏ అండ్ డబ్ల్యు) కె.వెంకటేశ్వర్లు "అభినందనలు" తెలియజేస్తూ... ఇదే స్ఫూర్తిని



కొనసాగిస్తూ రానున్న రోజులలో మరిన్ని రికార్డులను అధిగమించి నిర్దేశించిన ఉత్పత్తి, ఉత్పాదక లక్ష్యాలను నాణ్యతా ప్రమాణాలతో,రక్షణతో సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జిఎం డి శ్యామ్ సుందర్ ఏరియా ఇంజనీర్ ఆర్ శ్రీనివాస్ ఏజెంట్ కొండాపురం వీరభద్ర రావు ప్రాజెక్ట్ అధికారి పికెఓసి టి. లక్ష్మీపతి గౌడ్ ప్రాజెక్ట్ అధికారి మణుగూరుఓసి శ్రీనివాస చారి, డిజిఎం(పర్సనల్) ఎస్ రమేష్ డిజిఎం (ఐఈడి) కె వెంకటరావు డిజిఎం(ఎఫ్%ఎ) ఎం. అనురాధా, డా. శేషగిరి డిజిఎం(ఐఈ)సెహెచ్) మధన్ నాయక్ డిజిఎం(పర్చేస్) శ్రీనివాస మూర్తి, ప్రాజెక్ట్ ఇంజనీర్ పీకే వన్ వీరభద్రుడు మేనేజర్ మణుగూరు ఓసి బైరెడ్డి వెంకటేశ్వర్లు, ఏరియా సెక్యూరిటీ అధికారి కె శ్రీనివాస్ , ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ నీటి దినోత్సవం నీటిని సంరక్షిస్తేనే భవిష్యత్ తరాల మానవులకు మనుగడ

## - సాంప్రదాయ వనరులను సంరక్షించుకోవాలి
## - ధాన్ ఫౌండేషన్ ఐటిసి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: మార్చి 22 (నిజం చెప్తాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాబీ కొత్తగూడెం విద్యానగర్ కాలనీ లో హనుమాన్ సదన్ ఫంక్షన్ హాల్ నందు ధాన్ ఫౌండేషన్ నిర్వహణలో (ఐటిసి) ప్రపంచ నీటి దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు అందులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యవసాయ అధికారి వి బాబురావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని రామవరం కృషి విజ్ఞాన కేంద్రం (కె.వి.కె) ప్రోగ్రాం అధికారి వి లక్ష్మీనారాయణమ్మ మరియు ధాన్ ఫౌండేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోఆర్డినేటర్ ఎన్ వినయ్ కుమార్ పాల్గొనడం జరిగింది వినయ్ కుమార్ మాట్లాడుతూ ఐటిసి ధాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొత్తం ఏడు మండలాలలో సుమారు 12 వందలకు పైగా నీటి కుంటలను తవ్వించడం జరిగినది వాటిద్వారా సుమారు గా వర్షపు నీటిని పది కోట్ల లీటర్ల నీటిని పదిలిపెట్టడం జరిగింది జలాలను కాలుష్యం కాకుండా సంరక్షించుకోవాలి ఉపరితల జలాలను



రక్షించుకుంటూ పొదుపుగా వాడుకోవాలి ఇంకుడు గుంటలు తవ్వి జల సంరక్షణ చేసుకోవాలి వర్షపు నీటి సంరక్షణకై నిర్మాణాలు చేపట్టి మొక్కలను పెంచుతూ పచ్చదనాన్ని పెంచుకోవాలి ప్రతి ఒక్కరూ నీటిని సంరక్షిస్తూ భావితరాల భవిష్యత్ కోసం నీటిని పొదుపు చేయాలి సాంప్రదాయ వనరులైన చెరువులు కుంటలు చెక్ డాములు బోరు బావులు మొదలైన వాటిని రక్షించుకోవాలి తరువాత కె వి కె. లక్ష్మీనారాయణమ్మ మాట్లాడుతూ నీటిని సంరక్షించ వలసింది

పోయి వృధా చేస్తున్నారని వరిలో దాదాపు ఎక్కువ నీటిని వినియోగించి పండిస్తున్నారని ఆ రకంగా పండించడం వల్ల నీటి వృధా అవ్వడమే కాక రాబోయే తరాలకు నీటి ఎద్దడి ఏర్పడే ప్రమాదం ఉందని చెప్పడం జరిగింది టెక్నాలజీ ఎంత పెరిగిన దానిని వినియోగించుకుని రైతులు అధిక దిగుబడులు సాధించుటకు ప్రయత్నించట్లేదని చెప్పడం జరిగింది తక్కువ నీటితో వరిని పండించుటకు ప్రయత్నాలు చేయాలని చెప్పారుభద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యవసాయ అధికారి వి బాబురావు మాట్లాడుతూ బోరు బావి ఉన్న ప్రతి రైతు చేలోను ఇంద్లలోను ఇంకుడు గుంతలు తవించుకోవాలని చేలో తీసిన ఇంకుడు గుంతల కట్టల మీద మునగ చెట్లు పెంచుకోవడం వల్ల ఆదాయం వస్తుందని అదే ఇంకుడు గుంటలో చేపలు వేసుకోవడం వల్ల ఆదాయం సమకూర్చుకోవచ్చని ఇది ప్రతి రైతు పాటించాలని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో ధాన్ ఫౌండేషన్ సిబ్బంది రైతులు మహిళలు వయసులా సంఘం లీడర్లు పాల్గొన్నారు.

## జగదీష్ కాలనీ..లంబాడి కాలనీ మధ్య గల ముత్యాలమ్మ తల్లి జాతర...



భద్రాచలం మార్చి 22 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఉగాది పండగ రోజున జరిగే జాతర కు గ్రామ పంచాయతీ నుండి ఏర్పాట్లు చేయాలనీ కోరుతూ..భద్రాచలం గ్రామ పంచాయతీ కార్యనిర్వహణ అధికారి సి. హెచ్.శ్రీనివాస్ రావు,కి ఆహ్వాన పత్రిక అందజేసిన బి.ఆర్.ఎస్ మండల కన్వీనర్ ఆకోజు సునీల్.కుమార్.ముత్యాలమ్మ గుడి ఆలయ కమిటీ సభ్యులు గోసుల శ్రీనివాస్. రామకృష్ణ. గణేష్.బి.ఆర్ ఎస్.నాయకులు రామకృష్ణ. ప్రదీప్. తదితరులు ఉన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలి

**- 23 భగత్ సింగ్ ,రాజగురు, సుఖదేవ్ వర్ధంతిని జయప్రదం చేయండి.**
**- పీడియస్యూ నూతన డివిజన్ కమిటీ ఎంపిక.**
**- పిడి యస్యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ.**

భద్రాచలం మార్చి 22 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భారత ఉపఖండాన్ని ప్రభావితం చేస్తూ ప్రాణాలర్పించిన భగత్ సింగ్ రాజగురు, సుఖ దేవ్ లు స్ఫూర్తితో ఉద్యమించాలని పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ విద్యార్థులకు పిలుపునిచ్చారు. భద్రాచలం పట్టణం సాయి డిగ్ కళాశాలలో శనివారం భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ జీవిత పాఠ్యాంశాన్ని మరణ సందేశాన్ని విద్యార్థుల్లో కి తీసుకొని వెళ్లేందుకు పి డి యస్ యూ ఆధ్వర్యంలో బునిగల శివప్రసాద్ అధ్యక్షతన సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంపాటి పృథ్వీ మాట్లాడుతూ భారత స్వతంత్ర సంగ్రామంలో వందలాదిగా ఉద్భవించిన సాయుధ విప్లవ వీరులలో భగత్ సింగ్,రాజగురు, సుఖదేవ్ లు ప్రత్యేకతను సొంతం చేసుకున్నారని, భారతదేశం ఎదుర్కొంటున్న సమస్య లను మార్క్సిజాన్ని జోడించి విశ్లేషించిన మహా మెదడు ను దేశం కోల్పోయిందని భగత్ సింగ్ 94వవర్ధంతి లో ఆయన అన్నారు.



సామ్రాజ్యవాదానికి, పెట్టుబడుదారి విధానానికి,కులతత్వానికి,మతతత్వానికి వ్యతిరేకంగా పోరాడే భారత ప్రజలకు భగత్ సింగ్ నిరంతర పోరాట స్ఫూర్తిదాయకమని వారు అన్నారు. నేడు భారతదేశం హిందుత్వ ఫాసిజం తో ప్రత్యేకమైన పరిస్థితిని ఎదుర్కొంటుందని భగత్ సింగ్ అతని సహచరులు రాజగురు,సుఖ దేవ్ లు ఏ విధంగా అయితే మతాన్ని పూర్తిగా వ్యక్తిగతమని ప్రకటించి మతాన్ని అన్ని స్థాయిల్లో తీవ్రంగా వ్యతిరేకించి మతం విషయంలో రాజీ పడిని శత్రువుల్లా వ్యవహరించారో నేడు భారత విద్యార్థి, యువకులు వారి స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరం ఉందని అన్నారు. నేడు దేశంలో ఒకే జాతి ఒకే మతం ఒకే భాష అంటు ఫెడరల్ సూత్రాలకు వ్యతిరేకంగా బిజెపి పాలన కొనసాగిస్తుందని అందులో భాగంగానే పార్లమెంట్ అభిప్రాయాలను సైతం లెక్కచేయకుండా నూతన జాతీయ విద్యా విధానం అమలు చేయడం కోసం స్కిల్ ఇండియా పేరుతో బలవంతంగా ఆమోదించుకొని ప్రభుత్వ విద్యను బలిపీఠంపై ఎక్కిస్తుంది. యూనివర్సిటీల నూతన ముసాయిదాను తీసుకొచ్చి విశ్వవిద్యాలయాలలో పరిశోధక విద్యార్థులపై, ప్రజాస్వామ్య విలువలపై దాడి చేస్తుంది. దేశంలో కోట్లాదిమంది విద్యార్థి యువకులను కంపెనీ యాజమాన్యాలకు బానిసలను అందించే విధంగా విద్యా వ్యవస్థ మార్చబోతుంది. బిజెపి అనుసరించే విధానాలపై నేటి విద్యార్థి యువకులు భగత్ సింగ్ రాజగురు,సుఖదేవుల స్ఫూర్తితో ప్రశ్నించి వ్యవస్థ మార్పు కోసం కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. సెమినార్ అనంతరం భద్రాచలం డివిజన్ నూతన కమిటీని 15 మందితో ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నుకోబడిన కమిటీతో పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ ప్రమాణస్వీకారంచేయించారు.భద్రాచలం నూతన డివిజన్ కమిటీ ఎన్నిక మునిగేలా శివ ప్రశాంత్ డివిజన్ కార్యదర్శి..దండుగుల రామ్ చరణ్ డివిజన్ అధ్యక్షుడు.ఎం.భూమిక డివిజన్ సహాయ కార్యదర్శి కే.అక్షయ్ కుమార్ డివిజన్ ఉపాధ్యక్షుడు
పండు కోశాధికారిఈ కార్యక్రమంలో విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతికూలికి రేషన్ డీలర్ల ద్వారా సన్న బియ్యం పంపిణీ
## అదన కలెక్టర్ కిషోర్ కుమార్



నిర్మల్ కలెక్టరేట్ మార్చి 22 (నిజం చెబుతాం ప్రతినిధి)రేషన్ కార్డు ఉన్న ప్రతి కూలి కీ రేషన్ డీలర్ల ద్వారా సన్న బియ్యాన్ని పంపిణీ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ అధికారులను ఆదేశించారు. రేషన్ దుకాణాలలో సన్నబియ్యం సరఫరా అంశంపై రేషన్ డీలర్లు, రెవెన్యూ అధికారులతో ఆయన శనివారం తన ఛాంబర్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏప్రిల్ 1వ తేదీ నుంచి అన్ని రేషన్ దుకాణాలలో సన్నబియ్యాన్ని పంపిణీ చేయాలన్నారు. ప్రజలెవరికి ఎట్టి పరిస్థితుల్లోనూ దొడ్డు బియ్యాన్ని ఇవ్వవద్దు అన్నారు. సన్న బియ్యం జారీ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా ఉండాలన్నారు. వేసవికాలం ఎండలు అధికంగా ఉన్నందున్న రేషన్ దుకాణాలకు వచ్చే ప్రజల దాహార్తి తీర్చేందుకు మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాట్లు చేయాలని, ప్రజలుకు ఎండ నుంచి రక్షణ కల్పించేలా తగిన ఏర్పాట్లను చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సివిల్ సప్లయిస్ డిఎం వేణుగోపాల్, డిఎస్ఓ కిరణ్ కుమార్, రేషన్ డీలర్లు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సామాన్య ప్రజలకు తీసుకొని అందుబాటులోకి తేవాలి...

**- చంతనే గోదావరి ఉన్న ప్రజలకు ఇసుక కష్టాలు తప్పడం లేదు...**
**- జిల్లాలో అక్రమ ఇసుక వ్యాపారాన్ని అరికట్టాలి...**

భద్రాచలం మార్చి 22 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భారత రాష్ట్ర సమితి బిఆర్ఎస్ భద్రాచలం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అవసరాలకు పేదలకు ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని..చెంతనే గోదావరి ఉన్న భద్రాచలం పట్టణ ప్రజలకు ఇసుక అందని ద్రాక్షగా తయారైందని పేద ప్రజలకు ఉచితంగా ఇసుకను అందించాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ సెంటర్ వద్ద నిరసన వ్యక్తం చేసి అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా



భద్రాచలం మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణా పై రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా ఉందని చెబుతూనే అక్రమార్కులకు అండగా ఉంటుందని జిల్లాలో అక్రమంగా వాగులు గోదావరి నుండి ఇసుకను సరఫరా చేసుకుంటూ పేదలకు ఇవ్వకుండా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై సామాన్య మధ్యతరగతి ప్రజలు పోరాటం చేయాల్సిన పరిస్థితి వచ్చిందని.. కనీసం ప్రభుత్వం మంజూరు చేసిన రోడ్లు భవనాలకు కూడా ఇసుక అందించని దుర్మార్గ స్థితిలో ప్రభుత్వం ఉందని అన్నారు.. ప్రత్యేక జీవో తీసుకువచ్చి భద్రాచలం పట్టణంలో పాటు గ్రామాల్లో స్థానిక అవసరాలకు పనులకు ఇసుక ఉచితంగా ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు.నియోజకవర్గ సీనియర్ నాయకులు కోటగిరి ప్రమోద్ కుమార్, మండల పార్టీ కో.కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు,సీనియర్ నాయకులు కొల్లం జయ ప్రేమ కుమార్, అంబటి కర్ర కృష్ణ, అయినాలా రామకృష్ణ, తాండ్ర ప్రసాద్, కొల్లిపాక శివ,రావూరి రవి కిరణ్, ఇమంది నాగేశ్వరరావు, ప్రియాంక, రాహుల్,కుందూరు అప్పారావు తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ మైదానంలో గల స్విమ్మింగ్ పూల్ ని సందర్శించిన లిఅంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్



అంబర్పేట్: మార్చ్ 22( నిజం చెపుతాం )ఈ సందర్భంగా కార్పొరేటర్ స్విమ్మింగ్ పూల్ ని పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి వేసవి కాలం కావున పైగా విద్యార్థులకు సెలవులు వస్తుండడంతో త్వరితగతిన స్విమ్మింగ్ పూల్ ని మరమ్మతులు చేసి అందుబాటులోకి తీసుకురావాలని కోరడం జరిగిందిఅధికారులు కార్పొరేటర్ తో మాట్లాడుతూ ఒక వారం రోజుల్లో ప్రజలకి స్విమ్మింగ్ పూల్ ని అందుబాటులోకి తీసుకొస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో స్విమ్మింగ్ పూల్ సిబ్బంది మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాక నర్సింగ్ గంగపుత్ర,రాజు తదితరులు పాల్గొన్నారు

# మాడ్గుల మండలంలో జోరుగా గుంటలలో భూముల విక్రయాలు

**- ఇండ్లకు అనుమతులు ఇవ్వమంటున్న కార్యదర్శులు.. హా**
**మేము ఇప్పిస్తాము దర్జాగా కొనండి అంటూ దందా చేస్తున్న నాయకులు..హా**

మాడ్గుల మార్చి 22 (నిజం చెపుతాం):మండలంలోనిగ్రామాలలొ తక్కువ ధరకు గుంటల్లో భూములు కొనుగోలు చేసి ఇంటి నిర్మాణాలు దర్జాగా చేసుకోవచ్చని మండలంలోని ఇర్విన్,కలకొండ, బ్రాహ్మణపల్లి నర్సంపల్లి,నాగిళ్ల, అప్పారెడ్డిపల్లి,అవురుపల్లి, కొలుకులపల్లి,ఆర్కపల్లి,అందుగుల, నర్సాయపల్లి వీటితోపాటు తదితర గ్రామాలలో అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు అమాయక ప్రజలను మభ్యపెట్టి మోసం చేస్తున్నారనే విమర్శలు వెలువెత్తుతున్నా.ఇటీవల ఇర్విన్ గ్రామాన్ని మండలంగా చేస్తున్నారని వార్తలు పుకార్లు సికార్లు చేస్తుండడంతో ఇర్విన్ కు సమీపంలోని గ్రామాలలో గుంటల్లో భూముల విక్రయాలు జోరుగా కొనసాగుతున్నాయి.గుంటల్లో రిజిస్ట్రేషన్ చేసుకుని వ్యవసాయ ఆదాయత భూమిగా నమోదు అయితే ఇంటి నిర్మాణాలకు ఎలాంటి పర్మిషన్ ఇవ్వమని మండల అధికారులు,పంచాయతీ కార్యదర్శులు చెబుతున్నప్పటికీ రియల్ ముసుగులో నాయకులు ప్రజలకు మేము మేము అనుమతులు ఇప్పిస్తాం మీకెందుకు భయమని మోసం చేసి గుంటలలొ అంటగట్టి చేతులు దులుపుకుంటున్నారని పలువురు రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇండ్ల నిర్మాణానికి అనుమతులు తీసుకున్న లేఅవుట్ ల లోనయితేనే ఇంటి నిర్మాణం చేసుకోవడానికి బ్యాంకు రుణాలు సైతం అందుతాయని అధికారులు చెబుతున్నారు. గుంటల్లో రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారు నాలా కన్వెన్షన్,ఎల్ఆర్ఎస్ చేయించుకుంటేనే ఇళ్లకు అనుమతులు ఇస్తారు కానీ ఎలాంటి బ్యాంకు రుణాలు అందవు అని సంబంధిత అధికారులు చెబుతున్నారు. ఇప్పటికైనా గ్రామాలలో గుంటలలొ ఇంటి



నిర్మాణాల కోసం కొనుగోలు చేస్తున్నవారు ముందొచ్చే ముప్పును గమనించి కొనుగోలు చేయాలని లేకుంటే మరిన్ని కష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అధికారులు చెపుతున్నట్టు విశ్వాస నీయ సమాచారం.

## మాడ్గులలో 10వ తరగతి పరీక్ష కేంద్రాలను తనిఖీ



మాడ్గుల మార్చి 22 (నిజం చెపుతాం):మాడ్గుల మండల కేంద్రంలోనీ రెండు పరీక్ష కేంద్రాలలో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్ష లను జిల్లా విద్యా అధికారి సుసింధర్ రావు మాడ్గుల తాహాసిల్దార్ వినయ్ సాగర్ తో కలిసి పరీక్షలు నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ విద్యార్థులు మాల్ ప్రాక్టీస్ కు పాల్పడకుండా ఇన్విజిలేటర్లు జాగ్రత్త వహించాలని సూచించారు.విద్యార్థులకు పరీక్షల సమయంలో అవసరమైన సౌకర్యాలు కల్పించాలని పరీక్ష నిర్వాహకులకు సూచించారు. విద్యార్థులు మాల్ ప్రాక్టీస్ కు పాల్పడితే ఇన్విజిలెటర్లపై వేటు తప్పదని ఆయన హెచ్చరించారు. మండలంలో మూడు సెంటర్లలో నిర్వహిస్తున్న పరీక్షలకు నూరు శాతం విద్యార్థులు హాజరైనట్లు మండల విద్యాధికారి సర్దార్ నాయక్ చెప్పారు.

## రోడ్డుపై వాహనాలు పార్కింగ్ చేస్తే, చాలాన్లు వేస్తాం...





గండిపేట్, మార్చి 22 (నిజం చెపుతాం): ప్రజలకు అసౌకర్యంగా రోడ్డుపై వాహనాలు పార్కింగ్ చేస్తే ఆ వాహనాలకు చాలాన్లను వేస్తామని లంగర్ హౌస్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అంజయ్య తెలిపారు. లంగర్ హౌస్ బాపు ఘాట్, గాంధీ నగర్ లో డ్రైనేజీ మరమ్మతుల పనుల కోసం పైపులైను జరుగుతున్నాయి. అయితే కొందరు కావాలని రోడ్డుపై ద్విచక్ర వాహనాలను పార్కింగ్ చేస్తున్నారని దీంతో అటువైపు వెళ్లాలంటే వాహనదారులకు ఇబ్బందికరంగా మారుతుందని తమకు ఫిర్యాదులు అందాయని తెలిపారు. రోడ్డుపై అక్రమ పార్కింగ్లు చేస్తే సహించేది లేదని వాహనదారులను హెచ్చరించారు. అంతేకాకుండా అక్కడ ఉన్న జిమ్ము , చిన్నపిల్లల వైద్యశాల, మెడికల్ హాల్స్, ఛాయబండి, ఇతర షాపుల వారి అక్రమ పార్కింగ్ తో ఇబ్బందికరంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో తమకు పలుసార్లు ఫిర్యాదులు అందాయని రోడ్డుపై వాహనాలను అక్రమ పార్కింగ్ చేయకుండా తగు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో వాహనాలను పట్టుకొని చాలాన్లు వేస్తామని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అంజయ్య హెచ్చరించారు.

## భక్తి మార్గంలో నాయకులు



షాద్ నగర్ నిజం చెపుతాంమార్చ్ 22 ముక్తిని పొందేందుకు భక్తి ఒక మార్గము. జీవునికి , దేవునికి మధ్య వారధి భక్తి . కాల ప్రవాహానికి ఒడిదొడుకులకు అతీతమయినది భక్తి . హిందూధర్మ సంస్కృతిలో భక్తి గురించిన విశేషాలు అనేకానేకము ఉన్నాయి . సాధకులు, ఆరాధకులు ఏ విధంగా ఉండాలో మనకు నారదభక్తి సూత్రాలు విపులీకరించాయి. భక్తి తో తన ఇష్టదైవాన్ని ఆరాధిస్తే మనఃశ్శాంతి కలుగుతుంది . మనసులో చెడు ఆలోచనలకు తావుండదు . . . సన్మార్గములో నడిచేందుకు వీలుపడుతుంది . ఎన్నో మానసిక వ్యాధులకు దూరంగా ఉండవచ్చును . నిత్యజీవనంలో ఒత్తిళ్ళకు , ఒడిదొడుకులను తట్టుకునే మనోధైర్యం కలుగుతుంది. మనసు ప్రశాంతం గా ఉంటే శరీరము ఆరోగ్యం గా ఉంటుంది . 80 శాతము శరీరక రుగ్మతలకు మానసిక ఆందోళనే కారణము. భక్తి తో వీటినన్నింటినీ అధిగమించవచ్చును. అని షాద్ నగర్ పట్టణానికి చెందిన లితులసి రామ్ రాథోడ్ మరియు లిమలగారి సత్యనారాయణ అంటున్నారు.